


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 4 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 10 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మంకీ పాక్స్ అక్కడో ఇక్కడో అనుకుని వచ్చిన వారికి దేశంలోకి అది ప్రవేశించింది అన్నది తెలిసి కలవర పడుతున్నారు. మంకీ పాక్స్ ముప్పు మనకు లేదని ధీమాగా ఉన్న వారికి ఇది నిజంగా అలజడి రేపే అంశమే. నిజానికి చూస్తే మంకీ పాక్స్ గురించి గత కొంతకాలంగా విపరీతంగా ప్రచారం సాగుతోంది. భారత్ అయితే విదేశీ విమానాల ద్వారా వచ్చే **మిగతా 2లో..**

## ఉక్రెయిన్-రష్యా మధ్యలో చమురు దీపం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలై రెండున్నరేళ్లు.. అమెరికా సహా పశ్చిమ దేశాలన్నీ మొదటినుంచి ఉక్రెయిన్ వైపు నిలిచాయి. రష్యా పక్షాన చైనా, ఉత్తర కొరియా, ఇరాన్ మాత్రమే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ఎటువైపు? దీనిపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అయితే, దశాబ్దాలుగా మనకు రష్యా మిత్ర దేశం. అమెరికా మనల్ని శత్రువుగా చూసిన రోజుల్లోనే రష్యా సాయం చేసింది. ఇంకోవైపు ఉక్రెయిన్ **మిగతా 2లో..**

## రాహుల్‌ని అర్థం చేసుకోవడం కష్టం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ మీద చాలా రకాలుగా సొంత పార్టీ వారు బయట వారూ మాట్లాడుతూంటారు. రాహుల్ గాంధీని పప్పు అని ప్రత్యర్థులు ఎక్కువగా ర్యాంగింగ్ చేస్తూ వచ్చారు. ముఖ్యంగా బీజేపీ అయితే రాహుల్ ఇమేజ్ ని డ్యామేజ్ చేయడానికి పదే పదే ఇదే మాటను వాడింది. జనాల్లోకి ఇదే పంపించింది. సోషల్ **మిగతా 2లో..**

### జగనన్న కాలనీలో పవన్ కళ్యాణ్

## బోటు ప్రయాణం..!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వరద పరిస్థితిపై సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్.. ఆ తర్వాత పిఠాపురం వెళ్లారు. కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. స్థానికంంగా బోటులో ప్రయాణించి వెళ్లి మరీ వరద బాధితుల్ని కలుసుకున్నారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ముంపు సమస్య నుంచి వారిని కాపాడేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ముంపు ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పవన్ సూచించారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. గత **మిగతా 2లో..**

### పాపాల భైరవుడు

# జగనే!



- ఖజానా ఖాళీ కావడం.. కొత్త అప్పులు పుట్టకపోవడం కూడా జగన్ తప్పే..
- రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా కారణం జగనేనా..?
- ఖజానాలో కేవలం 150 కోట్లు మాత్రమే ఉన్నాయా?
- వైసీపీ అధినేతపై కూటమి ప్రభుత్వం భారీ విమర్శలు
- ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే, ఎంపీలు వరకు ఒకే మాట

*మరో రెండు రోజులలో మూడు నెలల పాలనను పూర్తి చేసుకోబోతోంది టీడీపీ కూటమి ప్రభుత్వం. అవును సకల పాపాలకూ జగనే కారణం. జగన్ ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు చేసి ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలు అయ్యాక కూడా జగన్ పేరునే బాగా వాడుకుంటోంది. మరో రెండు రోజులలో మూడు నెలల పాలనను పూర్తి చేసుకోబోతోంది టీడీపీ కూటమి ప్రభుత్వం. అంతే కాదు, వంద రోజులను కూడా సర్కార్ పూర్తి చేస్తోంది. అయితే ప్రతీ దానికీ జగనే కారణం అంటూ చంద్రబాబు నుంచి పవన్ కళ్యాణ్ నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ ఒకే మాట చెబుతున్నారు. ఏది లేకపోయినా జగనే కారణం. ఏది కాకపోయినా జగనే కారణం అంటున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ జిల్లాలోని అచ్యుతాపురం సెజ్ లో ప్రమాదం జరిగి 19 మంది చనిపోతే దానికి జగనే కారకుడు అని ఆరోపించిన కూటమి పెద్దలు తాజాగా బుడమేరు పొంగి బెజవాడ మునిగిపోతే దానికి జగనే కారణం అంటున్నారు. ఇక దీనితో పాటు లేటెస్ట్ గా చంద్రబాబు మరో మాట అంటున్నారు. ఏపీలో అప్పులు పుట్టకపోవడానికి జగనే కారణం అని అంటున్నారు. నిజానికి 2019లో ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యాక నాటి ఆర్థిక మంత్రి **మిగతా 2లో..**




### ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై

## హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల వేళ కండువాల మార్పు సాధారణంగా జరుగుతూ ఉంటుంది. ఎన్నికలు ముగిశాక ఏ ప్రభుత్వం కొలువుదీరు తుందో.. అందులోకి వలసలు కూడా కామన్. ఆ పార్టీ నుంచి ఈ పార్టీలోకి.. ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి మారుతూనే ఉంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలించింది. దాంతో అప్పటి నుంచి ఆ పార్టీ నుంచి వేరే పార్టీలోకి పెద్దగా వలసలు కొనసాగలేదు. ఆ పార్టీలోకే ఇతర పార్టీల నుంచి నేతలు వచ్చి చేరారు. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది. దశాబ్ద కాలం తరువాత **మిగతా 2లో..**

### విజయవాడ వరద బాధితులకు

## బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు

*సామాజిక బాధ్యతగా సేవలు నిర్వహణ*
*నిత్యవసర సరుకులు, పాలు, నీళ్ళు, మందులు పంపిణీ..*
*సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆదివారం స్థానిక విజయవాడ విజయవాడ పరిసర ప్రాంతాలలో వరద **మిగతా 2లో..**

## గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలి. సమనస బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం సమనసలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఉదయం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు ,నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల,త్రాగునీటి ప్లాంట్లు తదితరాలను పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిశీలించారు. పాఠశాలలో **మిగతా 2లో..**

### జీవో 85 కి వ్యతిరేకంగా ప్రభుత్వ వైద్యుల

## దశల వారీ ఆందోళన



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు 85 పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (ఎ.పి.పి.హెచ్.సి.డి.ఎ) వైద్యులు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉత్తర్వులను అన్యాయంగా వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా మంగళవారం నుంచి దశల వారీగా ఉద్యమిస్తామని గొల్లపూడిలోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయానికి ముందస్తు హెచ్చరిక చేసారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్య సిబ్బంది కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం విలేఖరులకు సోమవారం రాత్రి ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల ఫలితంగా తమ మూడేళ్ల సేవలకు అర్థం లేకుండా పోయిందని వాపోయారు. ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చడం అన్యాయమని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు. గత రెండు నెలలుగా ఈ జీవో 85ను రద్దు చేయమని అందరు అధికారులకు, శాసన **మిగతా 2లో..**

### ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీ


## మరెన్నో పతకాలు సాధించాలి

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆకాంక్ష
జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, జిల్లా అసోసియేషన్‌కు అభినందనల వెల్లువ



**భద్రాచలం, విశ్వంవాయిస్ న్యూస్ :** యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించి దేశ ఖ్యాతిని చాటిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీ రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని భద్రాచలం **మిగతా 2లో..**

## కడప మీదనే షర్మిల ఫోకస్



### జగన్‌కి బిగ్ ట్రబుల్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత షర్మిల తన టార్గెట్ మొత్తం వైసీపీ మీదనే పెట్టేశారు. ఏపీలో వైసీపీ లేకుండా పోతేనే కాంగ్రెస్ బలపడుతుంది అన్నది ఆమె ఆలోచనగా ఉంది. అదే సమయంలో సొంత అన్న జగన్ తో ఉన్న వ్యక్తిగత విభేదాలు కూడా ఆమెను వైసీపీ మీద మరింత టార్గెట్ చేసేందుకు పురి గొలుపుతున్నాయి. హై కమాండ్ కూడా ఇదే బాగుందనుకుని షర్మిలకే పగ్గాలు అపప్గించి పూర్తి స్వేచ్ఛ కూడా ఇస్తోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే వైసీపీకి అడ్డా లాంటి కడప గడ్డ **మిగతా 2లో..**

## వాగులు వంకలు జలాశయాలు నిండు కుండలు !

- ఏలేరు రిజర్వాయర్‌కు ప్రమాద హెచ్చరిక
- ఆందోళన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- ఏలేశ్వరం, పంపా జలాశయాల గేట్ల ఎత్తివేత
- నిండిన సుబ్బారెడ్డి, చంద్రబాబు సాగర్లు
- 86 గ్రామాలపై ఏలేరు జలాశయం వరద ప్రభావం
- తాహసిల్దార్ల నంబర్లే కంట్రోల్ రూం నంబర్లు
- పిఠాపురంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి
- కాకినాడ పర్యటించని పవన్ కళ్యాణ్

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆగష్టు 31 రాత్రి తెల్లారే సరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వరద జలం విలయాన్ని కళ్ళజూసారు. తదాదిగా నేటికీ ప్రజలు ప్రకృతి వరద భీభత్సం ప్రకోపాన్ని చవిచూస్తూ ఉన్నారు. ఆగష్టు నెల మాత్రం ప్రతీ ఏటా మాదిరిగానే అచ్చిరాని ఆగస్టుగా రాష్ట్ర వరద విలయ తాండవ పీడన చరిత్రలో లిఖితమైంది. ఆగష్టు, సెప్టెంబర్ మాసాలు అంటే శ్రావణ, **మిగతా 2లో..**












(మొదటిపేజీ తరువాయి)

## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

వారిని నేరుగా ఎయిర్ పోర్టులలోనే తనిఖీలు చేస్తూ అప్రమత్తం అవుతోంది. అయితే ఇప్పటిదాకా ఆఫ్రికా యూరోపియన్ దేశాలలోనే మంకీ పాక్స్ ఉందని భావించారు. కానీ అది దేశంలోకి ప్రవేశించింది అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఉనికిని భారత్ లో కనుగొన్నామని ఆ శాఖ పేర్కొంది. ఢిల్లీలో ఒకరికి మంకీ పాక్స్ వచ్చిందని నిర్ధారించింది. బాధితుడిని ఐసోలేషన్ లో ఉంచి టెస్టులు చేయగా ఇది వెల్లడి అయింది.ఆ రోగికి వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ టూ రకం మంకీ పాక్స్ వచ్చినట్లుగా పేర్కొంది. అయితే ఆ రోగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని ఎటువంటి ఇబ్బందులు లేవని కూడా పేర్కొంది.

## ఉక్రెయిన్-రష్యా మధ్యలో చమురు దీపం

అటు మిత్ర దేశం కాదు. అలాగని విభేదాలూ లేవు. మన విద్యార్థులు వేల సంఖ్యలో ఆ దేశంలో చదువుతున్నారు. నూనెలు సహా ఇతర దిగుమతులు ఆ దేశం నుంచే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ కు వ్యతిరేకంగా మాట్లాడలేని పరిస్థితి. మధ్యవర్తిత్వం ఎందుకో? ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైన తొలి రోజుల్లోనే మోదీ తాను మధ్యవర్తిత్వానికి సిద్ధం అని ప్రకటించారు. కాకపోతే ఆ వేడిలో ఎవరూ పట్టించుకోలేదు. తాజాగా రష్యా-ఉక్రెయిన్ లలో పర్యటించి శాంతి సందేశం ఇచ్చారు. పైకి మోదీ శాంతి ప్రయత్నాలే కనిపిస్తున్నా.. వెనుక చాలా వ్యూహమే ఉంది. కాగా, రష్యా నుంచి యూరప్ దేశాలు చాలావాటికి ఇంధనం సరఫరా అవుతుంటుంది. ఆ దేశం ఉక్రెయిన్ పై యుద్ధానికి దిగిన తొలి రోజుల్లో యూరప్ దేశాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ఇప్పుడు భారత్ కూడా అదే పరిస్థితుల్లో ఉంది. భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన చమురు దిగుమతులకు ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు అత్యవసరం. అందుకే మోదీ చొరవచూపారని సమాచారం. ఓవైపు మోదీ వచ్చాక భారత్ లో చమురు ధరలు రెట్టింపు అయిన వైనాన్ని ప్రతిపక్షాలు దెప్పిపొడుస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఇంకా ధరలు పెరిగితే అది ఇబ్బందికర పరిస్థితికి దారితీస్తుంది. అందుకే ధరలను స్థిరంగా ఉంచేందుకు ఉక్రెయిన్-రష్యాలకు సమ దూరం పాటించారు మోదీ. తద్వారా చమురు రవాణా చైన్ దెబ్బతినకుండా చూశారు. ఉక్రెయిన్ పై రష్యా దండయాత్రతో ఆఫ్రికా దేశాలకు అత్యంత ముఖ్యమైన గోధుమల సరఫరా నిలిచిపోయింది.

## రాహుల్‌ని అర్థం చేసుకోవడం కష్టం

మీడియా ద్వారా కూడా రాహుల్ ని పప్పు అంటూ వేళాకోళం చేస్తూ వచ్చింది. అయితే రాహుల్ పప్పు కాదు అని ఇటీవల ఆయన ప్రసంగాలు కానీ ఆయన వ్యవహార శైలి కానీ ప్రతిపక్ష నాయకుడిగా లోక్ సభలో అధికార బీజేపీ కూటమిని ఆయన నిలదీస్తున్న వైఖరిని చూసిన వారు కానీ కచ్చితంగా అర్థం చేసుకున్నారు. ఆ విధంగా తన మీద వేసిన ఈ బురదను రాహులే తొలగించుకున్నారు అని భావించాలి. ఆయన చేసిన భారీ పాదయాత్ర కూడా అందుకు ఉపకరించింది అని చెప్పాలి. ఇదిలా ఉంటే రాహుల్ ఈ నెల 8 నుంచి 10 వరకూ మూడు రోజుల పాటు అమెరికాలో పర్యటిస్తున్నారు ఈ సందర్భంగా ఎన్నారైలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. టెక్సాస్ లోని డాలస్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ కు పెద్ద ఎత్తున అందరి నుంచి స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్నారై విభాగం కన్వీనర్ అయిన శ్యాం పిట్రోడా రాహుల్ గాంధీని రిసీవ్ చేసుకున్నారు. అనంతరం డాలస్ లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ శామ్ పిట్రోడా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పప్పు కాదు అని అన్నారు. బీజేపీ ఈ విషయంలో రాహుల్ గాంధీ మీద తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అంతే కాదు కోట్లు కుమ్మరించి మరీ బీజేపీ రాహుల్ గాంధీని కించపరచే కార్యక్రమానికి తెర తీసిందని నిందించారు.

## బోటు ప్రయాణం..!


ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని, ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో సరి చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారని, రూ. 30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ.60 లక్షలు చెల్లించి కొన్నారని పవన్ ఆరోపించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నాం. ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని, కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానని తెలిపారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలన్నారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయన్నారు

## పాపాల భైరవుడు జగనే !

యనమల రామక్రిష్ణుడు ఖజానాలో కేవలం 150 కోట్ల రూపాయలే ఉన్నాయని చెప్పారు. మేము మొత్తం ఎక్కడెక్కడ అప్పులు చేయాలో చేసేశాం, ఇక వైసీపీ ప్రభుత్వానికి అప్పు పుట్టదు అని ఒక స్టేట్మెంట్ ఇచ్చినట్లుగా ఇపుడు అంతా గుర్తు చేసుకుంటున్నారు. కానీ జగన్ అయిదేళ్ల పాలనను అప్పులు తెచ్చే నడిపించారు. ఆయన ఎలా తెచ్చారు అంటే కేంద్రంలోని బీజేపీ సాయంతో అనే చెప్పాలి. ఇక ఇపుడు పది లక్షల యాభై వేల కోట్ల రూపాయలు అప్పు ఏపీకి ఉందని చెబుతున్న చంద్రబాబు అండ్ కో ఆ అప్పులో తమ వాటా అంటే 2014 నుంచి 2019 దాకా ఎంతో ఉందో మాత్రం చెప్పడం లేదు అని అంటున్నారు. ఆ అయిదేళ్ళ పాలనలో చంద్రబాబు ప్రభుత్వం కూడా రెండున్నర లక్షల కోట్లకు పైగా అప్పు చేసింది అన్నది వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. దాని కంటే ముందు ఏపీ విభజనతోనే 90 వేల కోట్ల అప్పుతో ఆవిర్భవించింది అని అంటున్నారు. ఆ విధంగా చూస్తే జగన్ ప్రభుత్వం చేసిన నికరమైన అప్పు ఆరు లక్షల కోట్లకు మించదని అంటున్నారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే ఏకంగా ఇరవై వేల కోట్ల దాకా అప్పులు తెచ్చిన సంగతి జనాలకు తెలియదు అని అనుకున్నారో ఏమో కానీ వరద బాధితుల సాక్షిగా బాబు గారు ఏపీకి అప్పులు పుట్టడం లేదని ఒక బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఏపీకి అప్పులు పుట్టకపోతే ఈ మూడు నెలలూ ఎలా గడచిందో ఆయనే చెప్పాలని కూడా అంతా అంటున్న పరిస్థితి. ఈ మూడు నెలలలో ఏపీకి సంపద ఏమైనా కొత్తగా పుట్టలేదు కదా అని కూడా ప్రశ్నిస్తున్నారు. మరో వైపు చూస్తే ఏపీకి అప్పు పుట్టలేదు అని చెబుతున్న టీడీపీ పెద్దలు పోలవరానికి పదిహేను వేల కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ అప్పు ఎలా పుట్టిందో కూడా చెబితే బాగుంటుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే బీజేపీతో అధికారికంగా ఏ విధమైన పొత్తు లేని వైసీపీ భారీగా అప్పులు తెచ్చుకుంటే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న టీడీపీ అప్పులు తెచ్చుకోలేదా అని సందేహించే వారూ ఉన్నారు. ఇవన్నీ పక్కన పెడితే ప్రతీ దానికీ జగనే కారణం అని బాబు అండ్ కో నిందించడం ఎంత వరకూ సమంజసం అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే జగన్ అయిదేళ్ళ పాటు అధ్వాన్నమైన పాలన చేశారు అనే కదా జనాలు ఆయనను ఓడించి విజనరీ అయిన బాబుని ఎన్నుకున్నది అని కూడా గుర్తు చేస్తున్నారు ఏపీకి సంపద సృష్టించి అన్నీ అమలు చేస్తామని చెప్పిన బాబు మూడు నెలలు అయింది సూపర్ సిక్స్ హామీల గురించి మాట్లాడడంలేదని గుర్తు చేస్తున్నారు. ఇక వివిధ శాఖల మీద శ్వేతపత్రాలు రిలీజ్ చేసి అందులో కూడా ప్రతీ దానికీ జగనే కారణం అని నిందించిన చంద్రబాబు జగన్ నామస్మరణలోనే తరిస్తారా తనదైన పాలన చూపిస్తారా అని జనాల నుంచి వస్తున్న ప్రశ్నలు. అదీ అదానీ 'ఎనర్జీ' ఒక ప్రభుత్వం బాగా లేదనే జనాలు పక్కన పెడతారు. కొత్త ప్రభుత్వం ఏదో చేస్తుందని నమ్ముతారు. కానీ పాత ప్రభుత్వాన్ని తిడుతూ కూర్చోమని కాదు, ఏది ఏమైనా చంద్రబాబు అనుభవం మీద ఆయన సంపద సృష్టించే నైపుణ్యం మీద విశ్వాసం ఉంచి జనాలు ఓటేశారు తప్ప జగన్ అన్నీ లేకుండా చేశారు, నేనేమి చేస్తాను బేలగా మాట్లాడానికి కాదని అంటున్నారు. మరి చంద్రబాబు ఇకనైనా ఈ రకమైన ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టి అసలైన పాలనకు తెర తీస్తారనే అంతా ఎదురుచూస్తున్నారు.

## జలాశయాలు నిండు కుండలు !






భాద్రపద మాసాలు. ఈ రెండూ కూడా అధిక వర్షాలకు సరైన చిరునామా అని ప్రతీతి. రాష్ట్ర వ్యాప్తంగా ముంచెత్తుతున్న వర్ష భీతావహం కాకినాడ జిల్లా మెట్ట ప్రాంతాలకు ఆశనిపాతంగా మారింది. ప్రస్తుతం ఈ జిల్లాలోని జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాలను వరదలు ముంచెత్తాయి. ఈ నియోజకవర్గాల్లో వాగులు వంకలు జలాశయాలు నిండు గర్భిణీలను తలపిస్తున్నాయి. చిన్న నీటి మడుగులు, పిల్ల కాలువలు కూడా నిండు కుండలు మాదిరిగా ఉన్నాయి. ఇవి పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం ఏలేరు జలాశయం, ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలోని సుబ్బారెడ్డి సాగర్, చంద్రబాబు సాగర్, శంఖవరం మండలంలోని అన్నవరం పంపా జలాశయం, శంఖవరం సమీపంలోని బొర్రా పెదబాపన్నదొర చెరువు వరద నీటితో నిండిపోయాయి. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వర నీరు వచ్చే అవకాశం ఉందని, దాని వల్ల పిఠాపురం ప్రాంతం ముంపుకు గురయ్యే అవకాశం ఉందని సాక్షాత్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. 24 టీఎంసీల సామర్థ్యం గల ఏలేరు జలాశయంలో 21 టీఎంసీల వరకూ వరద నీరు చేరుకోవడంతో నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికార్లు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఉప్పాడ ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కూడా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఒక్క ఏలేశ్వరం ఏలేరు జలాశయం నిండిపోయిన కారణంగా యర్రంపాలెం, పి.నాయకంపల్లె, పి.సూరంపాలెం, కె.నాయకంపల్లె, మర్రిపాక, రామవరం, గుర్రంపాలెం, జగ్గంపేట, రాజపూడి,ముక్కొల్లు, భూపాలపట్నం, రామచంద్రపురం, తామరాడ, రాజుపాలెం, గోనేడ, రామకృష్ణాపురం, సోమవరం, కృష్ణవరం, పాలెం, సోమనారాయణ పేట, గుడివాడ, జె.తిమ్మాపురం, పులిమేరు, తూర్పుపాకలు, జి.రాగంపేట చంద్రమాంపల్లె, కాంద్రకోట, కట్టమూరు, దివిలి, గోరింటాకు, తాటిపర్తి, ఉలిమేశ్వరం, సిరివాడ, మర్లోవ, తిరుపతి, చదలవాడ, వడ్లమూరు, భోగాపురం, ఫక్రుద్దీంపాలెం, గోకివాడ, జల్లూరు, నవఖంద్రవాడ, పి.రాయవరం, బి.ప్రత్తిపాడు, జములపల్లి, మాధవపురం, పి.తిమ్మాపురం, వెల్దుర్తి, బి.కొత్తూరు, నరసింగపురం, కోలంక, ఎల్ఎన్. పురం, పి.దొంతమూరు, విరవ, రాపర్తి, కుమారపురం, విరవాడ, మల్లాం, చిత్రాడ, మంగితుర్తి, కందరాడ, చింతలూరు, గజ్జనపూడి, పాండవులపాలెం, పెద శంకర్లపూడి, రౌతుపాలెం, శరభవరం, టి.రాయవరం, యు.జగన్నాధపురం, పెద్దిపాలెం, వెంకటనగరం, బంగారయ్యపేట, బలరామపురం, గంగవరం, ములగపూడి, గుమ్మరేగుల, కాపవరం, బోయనపూడి, పంద్రవాడ, పవర, వి.కె.రాయపురం, కొంతంగి, గొంధి కొత్తపల్లి, ఇసుకపల్లి, తిరుమాలి, యర్రవరం వంటి 86 గ్రామాలపై వరద నీటి ప్రవాహ ప్రభావం పడుతుందని, ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా పరిపాలనా కార్యాలయం ఓ ముందస్తు జాగ్రత్త చర్యల హెచ్చరికల ప్రకటను ఆదివారమే విడుదల చేసింది. అంతే కాకుండా ఆయా మండలాల తాసిల్దార్లను వరద తక్షణ రక్షణ సహాయక చర్యల అధికారులుగా నియమిస్తూ వారి ఫోన్ నెంబర్లనే కంట్రోల్ రూం నంబర్లుగా ప్రకటించింది. రెవిన్యూ, మండల ప్రజా పరిషత్తు, పోలీసు, నీటిపారుదల, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవనం శాఖల అధికారులు అందరినీ రేయింబవళ్ళు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

నిలిచిన వేములపాలెం వంతెనపై రాకపోకలు

ప్రత్తిపాడు మండలంలో ప్రధాన జలాశయం అయిన సుబ్బారెడ్డి సాగర్ నుండి వరద నీరు దిగువ ప్రాంతానికి భారీగా తరలి రావడంతో వేములపాలెం వద్ద ఏటి కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. స్థానిక వంతెన పైనుండి సుమారు అయిదు అడుగుల నీరు ప్రవహించడంతో గత నాలుగు రోజులుగా గిరిజన ప్రాంతాలకు, మైదాన ప్రాంతాలకు మధ్య రాక పోకలు నిలిచి పోయాయి. గిరిజనాపురం, వంతాడ, గోకవరం, వేములపాలెం, ఎరకంపాలెం, మెట్టి చింత, ఉలి గోగుల గ్రామాల గిరిజనులు మైదాన ప్రాంతాలకు నిరంతరం వచ్చి, నిత్యావసర వస్తువులు, వైద్య సౌకర్యం ఇతర అవసరాలు తీర్చుకుంటారు. గత నాలుగు రోజులుగా రాకపోకలు నిలిచి పోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలు వ్యాప్తి చెండటంతో ప్రజలు, గర్భిణీ స్త్రీలు అధికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వేముల పాలెం వద్ద లోతట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రం నీట మునిగింది. వెంటనే గిరిజన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను అధిగమించేలా వంతెన నిర్మాణం చేపట్టాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

అప్పన్నపాలెం వంతెనపై రాకపోకలు బంద్...!

అప్పన్నపాలెం, ఏలేశ్వరం గ్రామాలను కలిపే అప్పన్నపాలెం వారధి శనివారం మళ్ళీ పాక్షికంగా కుంగిపోయింది. గతంలో ఓ సారి కృంగి పోయిన వంతెన నది ఒడ్డు నుంచి విడిపోయింది. దీంతో అప్పుడు వంతెనపై రాకపోకలను తాత్కాలికంగా నిషేధించారు. వంతెనకు గొయ్యి పడ్డ ప్రాంతంలో మట్టిని పూడ్చి రాకపోకలను యధావిధిగా పునరుద్ధరించి ద్విచక్ర వాహనాలు, పాదచారులకు మాత్రమే అనుమతిచ్చారు. 2,000 సంవత్సరంలో ఏలేరు రిజర్వాయర్ అధికారులు 12,000 క్యూసెక్కుల నీటిని ఏలేరు దిగువ ప్రాంతాలకు ప్రధాన కాలువ ద్వారా విడుదల చేశారు. అప్పటికే వంతెన స్తంభాలను ఆనుకొని ఉన్న ఇసుకను అక్రమంగా తరలించడంతో వంతెన మూడు స్థంబాలు కుంగి, పలుచోట్ల ముక్కల ముక్కలై కుంగిపోయి వంతెన తన సహజ స్వరూపాన్ని కోల్పోయి ప్రమాద స్థాయికి చేరుకుంది. ఈ నెల నాలుగవ తేదీన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు వై.ఆర్.సి. ప్రాజెక్ట్ అధికారులు 2,500 క్యూసెక్కుల వరద నీటిని ప్రధాన కాలువ ద్వారా దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. దీంతో అప్పనపాలెం బ్రిడ్జి వద్ద మట్టి కొట్టుకుపోయి పెద్ద గోతులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ ఆర్.వెంకటేశ్వర రావు, ఎస్సై. ఎన్.రామలింగేశ్వర్రావు తమ సిబ్బందితో కలిసి వచ్చి హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేసి వంతెనపై రాక పోకలను నిషేధించారు. పోలీస్ కాపలా ఏర్పాటు చేశారు. దీంతో ఏలేశ్వరం పట్టణం నుండి అప్పన్నపాలెం, లింగవరం పాకలు, జగ్గంపేట మండలంలోని మామిడాడ, ఇర్రిపాక, మర్రిపాక, నరేంద్ర పట్నం, పట్టం భావరం తదితర గ్రామాలకు రాకపోకలు తెగిపోయాయి. నిత్యావసర సరుకులు, వ్యాపార లావాదేవీలకు, రైతుల పండించిన పంటలు ఏలేశ్వరం మార్కెటుకు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పనపాలెం బ్రిడ్జి కుంగి పోవడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మాణం చేయవలసిందిగా కలెక్టరను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. ఈ నేపథ్యంలో పెద్దాపురం ఆర్డీవో, ఆర్ అండ్ బి ఈఈ, పంచాయతీరాజ్ అధికారులు ఆదివారం వంతెనను పరిశీలించారు.

ఏలేరు వరదపై డిప్యూటీ సీఎం సమీక్ష..

వరదలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఏలేరు రిజర్వాయర్‌కు నీటి ప్రవాహం పెరుగుతుండటం, వర్షాల కారణంగా వరద ముప్పు పొంచి ఉన్నందున ముంపునకు గురైన గ్రామాల పరిస్థితిని అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ పవన్ కళ్యాణ్ సమీక్షించారు.

కాకినాడ జిల్లా కలెక్టర్ పరిస్థితిని వివరిస్తూ%%. ఏలేరు రిజర్వాయర్ కి ఇన్‌ఫ్లో ఉదయం 4 వేలు క్యూసెక్కులు ఉంటే సాయంత్రానికి 8 వేలు క్యూసెక్కులు ఉందన్నారు. రాత్రికి 10 వేల క్యూసెక్కులకు చేరుతుందని అంచనా వేశామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని జగనన్న కాలనీ, సూరంపేట కాలనీ, కోలంక, మాదాపురం, నవఖండవాడ ప్రాంతాలపై వరద ప్రభావం ఉంటుందని, యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## హైకోర్టు తీర్పు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొలువుదీరింది. దాంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, జడ్పీ, మున్సిపల్ చైర్మన్లతో పాటు కింది స్థాయి నాయకత్వం కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఇదే క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు

బాధితులకు బ్రైట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ కార్యక్రమాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమస్త కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ మేము విజయవాడ పరిసర వరదలకు గురైన ప్రాంతాలు అజిత్ సింగ్ నగర్,వైయస్సార్ నగర్, ఎన్టీఆర్ నగర్ మొదలగు ప్రాంతాలను సందర్శించగా అక్కడ హృదయ విదారకమైన దృశ్యాలు కనబడ్డాయని సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలు ఎందరో అక్కడ ఉన్నారని తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట లేకుండా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. అనంతరం ఆమె తన సంస్థ ప్రతినిధులతో కలిసి అక్కడ ప్రజలతో మాట్లాడటం జరిగిందని వాళ్లకు అవసరమైన నిత్యవసర సరుకులు, పాలు, నీళ్ళు, మందులతో పాటు పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులను అందించడం జరిగిందని, లోతట్టు ప్రాంతాల్లో సరైన సహాయ కార్యక్రమాలు జరగటం లేదని ప్రజలు చెప్పగా ఆయా ప్రాంతాల్లో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ బృందం సందర్శించి అక్కడ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పుడు ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమైన ఆయా ప్రాంతాల్లో తమ వంతు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి మా సంస్థ ముందుంటుందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఈ విషయంలో ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన మా సంస్థ సభ్యులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కాళ్ల శివశంకర్,ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్ కుమార్,మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు.. ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నారు.. సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా..అని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజును వివరాలు అడిగారు. తరగతి గదులలోని డిజిటల్ క్లాస్ బోర్డ్ ను పరిశీలించి విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయింది అని ప్రశ్నించారు. మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ కలుషితం కాని తాగునీటిని అందించాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేకంగా దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారీ ఆందోళన

సభ్యులకు అర్జీలు సమర్పించి నప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరాశ వ్యక్తం చేశారు. కోవిడ్ -19 సమయంలో మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు 85 ద్వారా పీజీ అవకాశాలను తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఇంత కాలం నిరసనలు, అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించక పోవడంతో సోమవారం విడుదలైన నీట్, పీజీ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ తరువాత వైద్యులు ఇలానే కొనసాగడం సాధ్యం కాక, ఆందోళనకు దిగవలసిన పరిస్థితి ఏర్పడిందని వారి గోడును వెళ్ల బుచ్చారు. దాంతో బాటు వారి భవిష్యత్తు కార్యాచరణను కూడా వెల్లడించారు. 10 తేదీ నుంచి విధులను నిర్వహిస్తూ, నిరసనగా వైద్యులు నల్ల బ్యాడ్జీలను ధరిస్తాం, 11, 12 తేదీల్లో సేవల్లో అంతరాయం లేకుండా నిరసన కొనసాగిస్తాం, ఈ రెండు రోజుల ప్రభుత్వ చర్చల కోసం ఎదురు చూస్తాం, 13 న ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించక పోతే వైద్యుల అత్యవసర సర్వీసులను మినహాయించి, అన్ని రిపోర్టింగ్‌లు, విసి, టి.సి. అధికారిక సమాచార బట్వాడాను నిలిపివేస్తాం, 14 న కేవలం అత్యవసర వైద్య సేవలకు మాత్రమే పరిమితం చేస్తాం, 15 న చలో విజయవాడ ర్యాలీని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వద్దకు చేపడతాం, 16 న 85 రద్దుకు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభిస్తాం ఆ ముందస్తు అల్టిమేటంలో పేర్కొన్నారు. 85ని రద్దు చేయాలని, వైద్యుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆ ప్రకటనలో కోరింది.

## మరెన్నో పతకాలు సాధించాలి

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. ఈ మేరకు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని , భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని , జిల్లా అసోసియేషన్ ను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికాలోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి భారతదేశం తరుపున ఎంపిక అవ్వడం కూడా జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన నిరుపేద క్రీడాకారుడు వంశీ సౌత్ ఆఫ్రికాలో జరగబోవు పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లడానికి ఖర్చుల నిమిత్తం రూ.1 లక్షా 60 వేలు అవసరమై ఉందని ఎమ్మెల్యే వెంకట్రావుకు తెలపగా , రాష్ట్ర శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డితో భద్రాచలం ఎమ్మెల్యే స్వయంగా ఫోన్లో మాట్లాడడం జరిగిందన్నారు. శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి స్పందించడంతో జిల్లా అసోసియేషన్ , స్టేట్ అసోసియేషన్ తో క్రీడాకారుడు మోడెం వంశీని తీసుకొని హైదరాబాద్ లో కలవనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ) , భీమవరపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## కడప మీదనే షర్మిల ఫోకస్

మీదనే షర్మిల ఫోకస్ పెట్టేశారు అని అంటున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని వైఎస్సార్ జిల్లాలో చావు దెబ్బ తీసింది కాంగ్రెస్. దాని వెనక షర్మిల వ్యూహాలు ఉన్నాయి. ఏకంగా కడప ఎమ్మెల్యే సీటుని వైసీపీ కోలోపోయింది. అదే సమయంలో కడప సిటీలో కాంగ్రెస్ కి 13 శాతం ఓట్లు వచ్చాయి. అంటే 24 వేల 500 ఓట్లుగా చెబుతున్నారు. అదే వైసీపీకి 35 శాతం ఓట్లు వచ్చాయి. కడపలో దశాబ్దాలుగా గెలవని టీడీపీ గెలవడం వెనక కాంగ్రెస్ వైసీపీని చీల్చిన భారీ ఓటు షే ఉందని అంటున్నారు. ఇక ఆ ఎన్నికల్లో కడప నుంచి వైసీపీ తరఫున మాజీ మంత్రి అంజాద్ భాషా పోటీ చేశారు. కాంగ్రెస్ నుంచి అఫ్జల్ ఖాన్ పోటీ చేశారు. ఈ ఇద్దరూ ముస్లిం అభ్యర్థులు. దాంతో హిందువు అయిన టీడీపీ అభ్యర్థి మాధవీ రెడ్డి మంచి మెజారిటీతో గెలిచారు. ఇక వైసీపీ బీజేపీ తెర వెనక పొత్తు అంటూ షర్మిల చేసిన ప్రచారం కూడా వైసీపీ ఓటమికి కారణం అయింది. ముస్లిములు సైతం దీనిని బలంగా నమ్మడంతోనే ముస్లిం మైనారిటీ ఓట్లు వైసీపీ నుంచి కాంగ్రెస్ కి పెద్ద ఎత్తున మళ్లాయని ఆ ఎన్నికల తరువాత జరిగిన విశ్లేషణ నిరూపించింది. ఇక వైసీపీ అభ్యర్థి అంజాద్ భాషా పట్ల కూడా ముస్లిం మైనారిటీ సమాజంలో వ్యతిరేకత ఉండడం ఆయన తమ్ముడి వ్యవహార శైలి కూడా వైసీపీని దెబ్బ తీసింది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో కడప అసెంబ్లీ సీటుకు వైసీపీ ఇంచార్జిగా అంజాద్ భాషానే వైసీపీ ఇంకా కొనసాగించడం వల్ల కూడా వైసీపీ మరింత వ్యతిరేకత మూటకట్టుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇవన్నీ గ్రహించిన మీదటనే కడప గడపలో వైసీపీని లేకుండా చేయాలన్న భారీ వ్యూహంతోనే షర్మిల కడప నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అఫ్జల్ ఖాన్ కి ఇచ్చారు అని అంటున్నారు. అంజాద్ భాషా మీద ఇటు ముస్లింలలో అటు సాధారణ ప్రజలలో వ్యతిరేకత ఉంది అని తెలిసినా అయానకే పార్టీ పగ్గాలు వైసీపీ అప్పగించడమే షర్మిల వ్యూహానికి కలసి వచ్చే అంశం అవుతుంది అని అంటున్నారు. అక్కడ అంజాద్ భాషా ఉన్నత కాలం కాంగ్రెస్ దూసుకుని వెళ్తుంది అని అంటున్నారు. ఒక స్థాయిలో కాంగ్రెస్ పట్టు సాధించాక ఇక వైసీపీ ఎన్ని మార్పుచేర్పులు చేసుకున్నా ఫలితం ఉండదని కూడా అంటున్నారు. మరి ఈ విషయంలో వైసీపీ ఏ రకమైన చర్యలకు దిగుతుందో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా ముందు కడపలోనే వైసీపీ నడ్డి విరగ్గొడితే ఏపీలో మరింతగా దూసుకుని పోవచ్చు అన్నదే షర్మిల ప్లాన్ గా కనిపిస్తోంది.ఏది ఏమైనా షర్మిల వైసీపీని టార్గెట్ చేశారు. దానిని చాలా ఈజీగా వైసీపీ చూస్తూ ఊరుకుంటే రానున్న రోజులలో సొంత ఇలాకాలోనే రాజకీయంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అంటున్నారు. చూడాలి మరి షర్మిల స్టెప్ కి కొత్త ఎత్తుగడను వైసీపీ ఏమి వేస్తుందో అన్నది.

## ఎడిటర్ వాయిస్

# సమస్య, నిర్మూలన

అవకాశం దక్కినప్పుడు మావోయిస్టులు కూడా ప్రతిఘటన పేరుతో ఏదో హత్యాకాండకు పాల్పడతారు. హతులు ఎవరైనా, మరణవార్తలు, ఛిద్రమైన మృతదేహాల ముఖచిత్రాలు ఎవరికీ ఆహ్లాదకరంగా, ఆహ్వానించదగినవిగా ఉండవు. మావోయిస్టు 'సమస్య'ను 2026 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈ మధ్య కూడా వాగ్దానమో, ఉద్ఘాటనో చేశారు. దేశంలో అశాంతి కలిగిస్తుందనుకుంటున్న ఒక అంశాన్ని చక్కబరచాలన్నది అమాత్యుడిగా ఆయన బాధ్యత కావచ్చు. కానీ, సమస్య అని చెబుతున్నదాన్ని సరిగా అర్థంచేసుకున్నారా లేదా అన్నది ప్రజలకు, సమాజానికి ముఖ్యం. ప్రభుత్వం, దాని ప్రతినిధులు ఒక క్లిష్ట పరిస్థితి కారణాలను సరిగా గుర్తించలేకపోతే, దానికి అనుసరించే పరిష్కారమార్గాలు కూడా పొరపాటువే అవుతాయి. ఒక్కోసారి, 'సమస్య' కంటె మించినవి అవుతాయి. రెండేళ్లు, మూడేళ్లు అని వ్యవధి విధించుకోవడం దాదాపు అరవై ఏళ్ల నుంచి భారతదేశపు హెూంమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేస్తూనే వచ్చారు. ఏ పరిస్థితీ అకారణంగా, అకస్మాత్తుగా జనించదు. కారణాలను వదిలివేసి, వాటి ప్రతిస్పందనలను నిర్మూలిస్తే, సమస్య కొనసాగుతూనే ఉంటుంది. నక్సలిజానికి కానీ, మావోయిజానికి కానీ, వ్యవస్థల వైఫల్యంలో, పాలనలలోని అప్రజాస్వామికతలలో, కొరతలలో సానుకూలతలు ఏర్పడ్డాయి. రాజ్యం, దాని రాజకీయ నాయకత్వం తమ స్వయంకృతాల వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని చక్కదిద్దే పనిని భద్రతా యంత్రాంగానికి అప్పజెబుతున్నవి. ఫలితంగా హింస, ప్రతిహింస, మరింత హింస అనే చట్రం నిరంతరంగా కొనసాగుతూ వస్తున్నది. ఘర్షణాత్మక వాతావరణం నిరంతరంగా కొనసాగడం, అందులో ప్రాణనష్టం జరగడం ప్రజాస్వామ్యాన్ని కోరుకునేవారిని తీవ్రంగా బాధిస్తుంది. బాధించాలి. కానీ, దేశవ్యాప్తంగా ప్రధాన రాజకీయ స్రవంతిలో ఈ పరిస్థితిపై ఒక మౌనం, నిశ్శబ్ద అంగీకారం నెలకొనడం బాధాకరం. ఆయుధధారులై, ప్రభుత్వంతో తలపడుతున్నవారు నిర్బంధచర్యలు ఎదుర్కొనడం అనివార్యమనుకున్నా, పెద్ద సంఖ్యలో అమాయక ఆదివాసులు సానుభూతిపరులుగా, ఆశ్రయదాతలుగా అనుమానితులై హతులవుతున్నారన్న వార్తలు కూడా భారతీయ పౌరసమాజాన్ని పెద్దగా కదలించలేకపోతున్నాయి. మావోయిస్టులను 'ఏరివేయడానికి' భద్రతా దళాలు అనుసరిస్తున్న పద్ధతుల గురించి కూడా ఆందోళనకరమైన వార్తలు వింటున్నాము. ప్రభుత్వాలకున్న కర్తవ్యాలేమైనా, వాటిని చట్టబద్ధంగా మాత్రమే నెరవేర్చాలి. నక్సల్ ప్రభావం ఉధృతమైన సమయాల్లో, అది శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదంటూ అవసరార్థం సూక్తులు వల్లించే రాజకీయవాదులు, ఈ సమయంలో మాత్రం మౌనం వహించడం న్యాయం కాదు. కల్పించుకోవాలి. పారదర్శకత కోసం ప్రయత్నించాలి. ఉద్రిక్తతను ఉపశమింపజేసి సంప్రదింపుల అవకాశాలను అన్వేషించాలి. దేశంలో అనేకచోట్ల నిషిద్ధ బృందాలతో కేంద్రం చర్చలు జరుపుతున్నది. మావోయిస్టులతో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి చర్చల ప్రయత్నం జరిగింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో జాతీయస్థాయిలో కూడా స్వామి అగ్నివేశ్ ఆధ్వర్యంలో కొంత ఆలోచన సాగింది. ఎక్కడో జరుగుతున్న గాజా విధ్వంసం విషయంలో అయినా కలవరం వ్యక్తం చేయగలుగుతున్న పక్షాలు, మన దేశంలోనే, మన మధ్యనే ఒక ఆదివాసీ రాష్ట్రంలో జరుగుతున్న అవాంఛనీయ పరిణామాలను ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు. మావోయిస్టులు కూడా భారతదేశంలోని సకలపక్షాలనూ ఉద్దేశించి, సంభాషించాలి. పరిస్థితిని మెరుగుపరచడానికి మార్గాలను అన్వేషించవలసిందిగా పౌరసమాజాన్ని గట్టిగా అభ్యర్థించాలి. కాల్పుల విరమణకు తమవైపు నుంచి చేయగలిగిన ప్రతిపాదనలను ప్రజల ముందు బహిరంగపరచాలి. ఆదివాసీల గురించి గొప్పగా చెబుతారు. వారికి నాగరిక ఫలితాలు ముట్టజెప్పి, జనజీవన స్రవంతిలోను, ప్రధాన మతాలలోనూ కలుపుకోవాలని చూస్తారు. కానీ, వారికి ఉన్న సామాజిక, రాజకీయ పలుకుబడి అతి స్వల్పం. వారి ప్రాణాలకు పెద్ద విలువలేదు. వారికి అండగా తక్కిన సమాజం అంతా నిలబడితే గనుక, వారు మాత్రం నక్సలైట్ల వెనుక ఎందుకు సమీకృతులవుతారు? అన్ని రకాలుగా అణగారిపోయి, అప్రధానులైపోయిన ఆదివాసులను గుట్టుచప్పుడు కాకుండా బాధించడం సాధ్యపడితే, నాగరికత, సభ్యత, ప్రజాస్వామికత అంటూ గొప్పలు చెప్పుకోవడం ఎందుకు?



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

కలకత్తా మెడికల్ విద్యార్థిని అత్యాచారం హత్య కేసులో

# త్వరితగతిన న్యాయం చేయాలి

### వైద్యుల పరిరక్షణకై ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలి

### సి.బి.ఐ విచారణ చేపట్టి నెల రోజులు గడిచిన నిందితులను శిక్షించలేదు..?

### రాజమండ్రి గైనకాలజిస్టుల అసోసియేషన్ డా. అరుణ కుమారి డిమాండ్






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్‌జి కేర్ మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రిలో గత నెలలో జరిగిన మెడికల్ విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన విషయంలో న్యాయం జరగలేదని రాజమండ్రి గైనకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షురాలు డా. ఐ.వి అరుణ కుమారి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వరనగర్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు రాజమండ్రి గైనకాలజిస్టుల అసోసియేషన్ సభ్యులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు రాజకీయ నాయకుల సహకారంతో హాస్పిటల్ సిబ్బంది సాక్షాలు తారుమారు చేస్తారనే ఆరోపణల మధ్య సి.బి.ఐ విచారణ చేపట్టి నెల రోజులు దాటినా నిందితులను శిక్షించలేదని అన్నారు. కీలక మైన డిఎన్ఏ ఎవిడెన్స్ ఇప్పటి వరకు బయటకు రాకపోవడంతో కేసు పక్కదారి పడుతోంది అనే ఆందోళన వ్యక్తం చేశారు. మానవ సమాజం సిగ్గు పడేలా అత్యంత పాశవికంగా ఒక డాక్టర్ ప్రాణాలు తీసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దురాగతాలను అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు అవసరమని చెప్పారు. ఇప్పటికే ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయడం, లైంగిక హింసకు పాల్పడేవారికి కఠిన శిక్షలు పడేలా చేయాలని పేర్కొన్నారు.

**వైద్యులపై హింసను నివారించేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలి**

వైద్యులు, వైద్య నిపుణులు, వైద్య సంస్థలపై దాడులను నివారించడానికి ఉద్దేశించిన 2019 రూపొందించిన బిల్లును అమలు చేయాలని కోరారు. అలాగే ఆరోగ్య సంరక్షణ కార్మికులపై మానసిక, శారీరక హింసకు పాల్పడే వారికి కఠినమైన శిక్ష విధించేలా కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలను నాన్బెయిలబుల్ కేసులు పరిగణించాలని రిక్వెస్ట్ చేశారు. దేశంలోని కేవలం 17 రాష్ట్రాల మాత్రమే వైద్యుల పరిరక్షణకై ఉన్న చట్టాలను అమలు చేస్తున్నాయని అన్నారు.పాత్రికేయుల సమావేశంలో ప్రముఖ గైనకాలజిస్టులు ఆర్ ఓ జి ఎస్ వై సెక్రటరీ డా. దేవిశ్రీ,డాక్టర్ సంధ్యదేవి,డా. సుజాత, డా.వేణు మాధవి,డాక్టర్ జ్యోతి,డాక్టర్ దీప్తి, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ లలిత,డాక్టర్ మంగా, డాక్టర్ దివ్యాన్ ,డాక్టర్ రేఖ డాక్టర్ చందన వర్ధిని పాల్గొన్నారు.

మన్యంవాసులకు డ్రోన్లు సహాయంతో

# సహాయం అందజేయాలి

### ఆదివాసి జేఏసీ డిమాండ్



**దేవిపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
మాన్యం వాసులకు నిత్యవసర వస్తువులు,పాలు,మెడిసిన్స్ తక్షణమే కూటమి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,మన్యం పార్వతి పురం జిల్లా,శ్రీకాకుళం జిల్లా,విజయ నగరం జిల్లా,ఏలూరు జిల్లా,పాత తూర్పు గోదావరి జిల్లా మొదలైన జిల్లాలలో బంగాళాఖాతం లో అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో సపటాలు, బిడ్జిలు కొట్టుకు పోవటంతో సిగ్నల్స్ లేకపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా జనజీవనం స్తంభించిపోయిందన్నారు. కావున మన్యం ప్రాంత వాసులకు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉచితంగా నిత్యావసర వస్తువుల, పాలు, మెడిసిన్స్ డ్రోన్లు సహాయంతో పంపిణీ చేసి ఆదుకోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.



# ఘనంగా విద్యాగణపతి 26వ నవరాత్రి మహెూత్సవాలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక తాలూకాఫీసు ఉత్తర వీధిలోని విద్యాగణపతి దేవాలయంవద్ద 26 వ విద్యాగణపతి నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు గాదేపల్లి సత్యనారాయణ అన్నపూర్ణ దంపతులు ఆధ్వర్యంలో సిద్ధి వినాయకుని పూజ జరిగింది. ఆకెళ్ళ సుబ్బారావు నిర్వహించిన గణపతి హెూమంలో చెరుకుపల్లి సందీప్,వెంకటరమణ కల్యాణి దంపతులు పాల్గొన్నారు.అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, సాయంత్రం 6 గంటలకు స్వామివారికి నిత్యపూజలు జరుగుతాయని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కె.వెంకటేశ్వర్లు నాదస్వరం, వై.ఎన్.వి.సత్యనారాయణ డోలు వాద్యం అలరించాయి.

# మళ్లీ వరద కష్టాలు

### ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది

### ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతస్థాయిలో శబరి నది ప్రవాహం


### మళ్లీ పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు


























**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చింతూరు వద్ద శబరి నది ఉధృతస్థాయిలో ప్రవహిస్తుంది అలాగే వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి మండలంలోని చీకటి వాగు సోకులేరు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో చింతూరు వర రామచంద్రపురం మండలాలకు గత రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి అలాగే రామచంద్రపురం మండలం అన్నవరం వారు కూడా ఉధృత స్థాయిలో పొంగి ప్రవహిస్తోంది దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎగువన ఉన్న సీలేరు డొంకరాయి డ్యాములు ఉన్న అన్ని గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు అధికారులు వదలడంతో రికార్డు స్థాయిలో శబరినది సోమవారం ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇంచుమించు 10 నుంచి 12 అడుగులు వరకు పెరిగింది. ఈ విధంగా పెరగడం తో చింతూరు గ్రామంలో ఉన్న శబరి నది ఒడ్డు అలాగే బీసీ కాలనీ గొల్ల బజారు తదితర ప్రాంతాలు వరదనీరు చేరింది దీనితో అక్కడ ప్రజలు మరల పునరావస్ కేంద్రాలకు అధికారులు ముందుగా అప్రమత్తం అవడంతో సోమవారం ఉదయం నుండి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ పంచాయతీ వారు చాటింపు చేస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ రెండు నెలల కాలంలో ఈ వరదలు రావడం ఇది మూడోసారి దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద దోబూచులాటతో చాలామంది ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా వరద నీరు చింతూరు మండలం కల్లేరు వద్ద జాతీయ రహదారి పై చేరడంతో ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి ఇది ఇలా ఉండగా ముంపు మండలాలైన వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక మండలాలలో ఉన్న కొన్ని లోతట్టు గ్రామాలు కూడా అధికారంలో అప్రమత్తం చేస్తూ ఐటిఐ అధికారులు సిద్ధమయ్యారు కూనవరం మండలం మురుమూరు వద్ద రహదారిపైకి వరద నీరు చేరడంతో తెలంగాణ రాష్ట్రం కి కూడా రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద కూడా గోదావరి నది నెమ్మదిగా పెరుగుతుండడంతో ఈ వరద వృద్ధికి ఇంకా పెరుగుతుంది అని అధికారులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ముంపు మండలాల ప్రజలకు ప్రతి ఏటా ఈ రెండు సంవత్సరాలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుంది.

# క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

### క్రీడల్లో గెలుపోటములు సహజం

### షటిల్ టోర్నమెంట్ ఛాంపియన్లకు బహుమతి ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని క్రీడాకారులు మనస్ఫూర్తిగా అంగీకరించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే, 78వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024 కమిటీ చైర్మన్ ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవుపలికారు.స్థానిక నారాయణపురంలోని ఆర్ఎంసి ఇండోర్ షటిల్ కోర్టులో ఆదివారం ప్రారంభమైన బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు రెండో రోజుకు చేరుకున్నాయి. సోమవారం పలు టీముల మధ్య పోటీలు జరగగా విజేతలుగా నిలిచిన టీమ్లకు సోమవారం సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఛాంపియన్లకు ట్రోఫీలు అందించి మెడల్స్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. అందువల్ల క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కాగా సోమవారం పలు బృందాల మధ్య పోటీ జరగగా పలువురు విజేతలుగా మరి కొందరు రన్నర్లుగా నిలిచారు. వీరిలో ఉమెన్ టీం ఛాంపియన్షిప్లో కర్ణాటక విజేతగా నిలవగా తమిళనాడుగా రన్నర్ గా నిలిచారు. బాయిస్ టీం ఛాంపియన్షిప్లో కర్ణాటక విజేతగా నిలవగా తమిళనాడు రన్నర్ గా నిలిచారు. గర్ల్స్ టీం ఛాంపియన్షిప్ లో తమిళనాడు విన్నర్ కాగా తెలంగాణ రన్నర్ గా నిలిచారు. ఛాంపియన్లకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఎస్ మురళీధరన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ కర్ణాటక సెక్రటరీ పి రాజేష్, ఆంధ్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మ చౌదరి, కమిటీ సభ్యులు అత్తి సత్యనారాయణ,కొత్తపల్లి బాలసుబ్రమణ్యం తదితరులు ట్రోఫీలను అందచేశారు.

## మోరంపూడి ఫ్లై ఓవర్ వంతెనపై

# ట్రాఫిక్ అనుమతికి శ్రీకారం



**జాతీయ రహదారి వాహనాల ట్రాఫిక్ దృష్ట్యా ప్రారంభం**

**రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రహదారిపై ఉన్న రద్దీని తగ్గించే విధంగా జాతీయ రహదారిపై ఉన్న మోరంపూడి ఫ్లై ఓవర్ పై ట్రాఫిక్ ను అనుమతిస్తూ నేడు ప్రారంభించు కుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.ఆదివారం రాజమండ్రి మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి గట్కారి, స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిరెడ్డి వాసు కృషి వల్ల నేడు ఫ్లైఓవర్ పై సాధారణ ట్రాఫిక్ ను ప్రారంభించుకుంటున్న మన్నారు. రహదారిపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, ప్రమాదాలు నివారించే విధంగా నేడు ఫ్లైఓవర్ ను ప్రారంభించుకోవడం చాలా ఆనందించ వలసిన విషయం అన్నారు. ఎక్కడైతే నిత్య రద్దీ వలన ప్రజల ప్రాణాలకు విఘాతం ఏర్పడుతుందో ఆయా ప్రదేశాల్లో ఫ్లైఓవర్ నిర్మించుకోవడం రద్దీని నివారించి వారి ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి ఫ్లైఓవర్ లను ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని , ఆ మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఏ దేశమైనా ఆ దేశంలో ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేసినప్పుడే అభివృద్ధి చెందుతుందన్నారు. మోరంపూడి జంక్షన్ వద్ద పై వంతెన గతంలో ఎప్పుడో ప్రారంభించు కున్నప్పటికీ త్వరితిగతిన పూర్తి కాలేదని నేడు పనులను పూర్తి చేసి ఈరోజు సాధారణ ట్రాఫిక్ ను ఫ్లై ఓవర్ పై వాహనాలు రాకపోకలు ప్రారంభించిన అనంతరం సర్వీసు రోడ్డును కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ జాతీయ రహదారిపై ఉన్న దివాన్ చెరువు, బొమ్మూరు, ఐటిసి, వేమగిరి ఫ్లై ఓవర్లను కూడా వేగవంతముగా చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియను కూడా ప్రారంభిస్తామన్నారు. ఈ ఫ్లైఓవర్ల నిర్మాణంలో కొద్దిపాటి మార్పులను కేంద్రమంత్రి గడ్కారి సూచనలు పరిగణన లోకి తీసుకుని డిజైన్ చేశారన్నారు. త్వరలో ఆ ఫ్లైఓవర్ నిర్మాణం కూడా చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కారి ఆంధ్రప్రదేశ్ కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని ఈ సందర్భముగా వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా మన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ గతంలో రాజమండ్రి ఎంపీ గా మురళీ మోహన్ ఉన్న సమయంలో వేమగిరి నుంచి దివాన్ చెరువు వరకు ఐదు ఫ్లై ఓవర్లు మంజూరు అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణ ప్రక్రియ లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. నగరంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారి దివాన్ చెరువు పొట్టిలంక వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించిన లక్ష్యం నెరవేరలేదు అన్నారు. త్వరలోనే వాటి సాకారం దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. ఇందులో ప్రజా ప్రతినిధులు పాత్ర వాటిని పర్యవేక్షిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానం చేసుకుంటూ అభివృద్ధి దిశగా అయ్యో ప్రాంతాలను తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గత పాలకుల అవగాహన రాహిత్యంతో నాలుగు ఫ్లై ఓవర్లను కోల్పోయి ఉన్నామన్నారు. వీడు రాజమండ్రి పార్లమెంటు సభ్యులు వాటిని నిర్మించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రాజమండ్రి ప్రజలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోది, కేంద్ర మంత్రి నితిన్ గాడ్కారీ, స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, జాతీయ రహదారుల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



### కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని

## కలిసిన జిల్లా ఎస్పీ

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నగరంలో పలు ప్రారంభోత్సవానికి గాను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ని అర్ ఏం సీ షటిల్ కోర్టు టోర్నమెంట్ వద్ద తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

---

### చీపురుపల్లి గ్రామ రహదారిపై

## పొంచి ఉన్న ప్రమాదం

**పట్టించుకోని ఆర్ అండ్ బి, పంచాయతీ సిబ్బంది**



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని చీపురుపల్లి గ్రామ పంచాయతీ డ్యామ్ సమీపంలో ప్రజలు అనునిత్యం వందలాదిగా తిరిగే రహదారి మధ్యలోనే రోడ్డు గుండ్రటి పెద్దగా రంధ్రలా ఏర్పడటంతో చీపురుపల్లి గ్రామం నుండి సీతానగరం రావాలంటే ప్రమాధ భరితం గా ఉందని, నెలలు గడుస్తున్నా పట్టించుకొనే వారే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యన పెద్ద గోతులు ఏర్పడడం వలన ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగాయని గ్రామస్తులు అంటున్నారు. వ్యవసాయ భూములు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉండటం వలన రైతులు,రైతు కూలీలు ప్రతి రోజు భారీగా జనసంచారం ఉంటుందని అంతే కాకుండా ఈ రహదారి పై ప్రతి రోజు వందలాదిగా వాహనాలు,ప్రయాణికులు వెళ్తూ ఉంటారని రోడ్డు మధ్యలో గుంతలు ఉన్నా పట్టించుకోకుండా ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని గ్రామస్తులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు గాని,గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. జనసంచారం ఉన్న ప్రదేశం,వాహనాలు నడుస్తున్న రహదారి మధ్యన రెండు గోతులు ప్రమాదానికి పొంచివున్నా వాటిని పూడ్చడానికి అధికారులు ఎందుకు ముందుకు రావడంలేదని పలువురు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదానికి పొంచివున్న రోడ్డు మధ్యలో తూరల వలన ఏర్పడిన గోతులను పూడ్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

---

### పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారులు నిగ్గు తేల్చాలనికోరుతున్న

## గ్రామ ప్రజలు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవ పురం గ్రామ పంచాయితీలో ఇటీవల కాలంలో గ్రామ పంచాయతీ శాఖ అధికారి డి ఎల్ పి ఓ 27 లక్షల నిధుల దుర్వినియోగంపై పంచాయతీ సర్పంచ్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రఘుదేవపురం గ్రామపంచాయతీకి చెందిన కూటమి నాయకులు ప్రజాధనం వృధా కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ శాఖ జిల్లా అధికారులకు,జిల్లా కలెక్టర్కు తగిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా గానీ సంబంధిత అధికారులు నెలలు గడుస్తున్నా నిధుల దుర్వినియోగం పట్ల నిగ్గు తేల్చకపోవడంపై ప్రజల్లో అధికారుల పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్న సందర్భం ఏర్పడింది. అప్పట్లో రఘుదేవపురం పంచాయతీకి డి యల్ పి ఓ రాకతో తూ..తూ.. మంత్రంగా నామమాత్రపు లెక్కలు రాసి పంచాయతీ సిబ్బంది చేతి రాతలతో చేతులు దులుపుకున్నారని కూటమి నాయకులు బలంగానే ఆరోపణలు చేస్తున్నారు. వివాదాస్పదంగా రోజురోజుకూ పలు ఆరోపణలతో రఘుదేవపురం గ్రామపం చాయతీలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాల్సిన అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంత మేర నిధుల దుర్వినియోగం జరి గాయనే లెక్కలు తేల్చి ప్రజలకు వివరణ ఇస్తామన్న డియల్ పిఓ మండల అధికారులు నేటికీ స్పందించక పోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత పంచాయతీ నాయకుల,సర్పంచ్ నుండి సంబంధిత అధికారులకు భారీగానే ముడుపులు అందాయేమోననే అనుమానాలను ప్రజలు వ్యక్త పరుస్తున్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలను ప్రజాదర్బారద్ ద్వారా అతి తక్కువ కాలంలోనే ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడతామని చెబుతున్న నేటి కూటమి ప్రభుత్వ అధికారులు త్వరిగతిన మిస్టరీగా మారిన రఘుదేవపురం పంచాయతీ నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో జరిగిన అవకతవకలను ప్రజలకు వెల్లడించాలని గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

---

## వైసిపికి గుడ్ బై... టిడిపిలో చేరికలు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామం గోపాలరావుపేట కు చెందిన పెట్ట సురేష్, నేరేడిమిల్లి వెంకటేశ్వరరావు, పెట్ట వెంకటరమణ, సిరెళ్ళ శ్రీనివాసరావు, నేరేడిమిల్లి నిఖిల్, పెట్ట కృష్ణంరాజు, బుల సుబ్బారావు, నేరేడిమిల్లి అనిల్ కుమార్, మాసాబత్తుల భరత్, పెట్ట సత్యనారాయణ లు టిడిపి లో చేరారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో ఆదివారం వైసీపీ కి గుడ్ బై చెప్పి తెలుగుదేశంపార్టీ లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో అంతా అస్తవ్యస్తం అయిందని విమర్శించారు. పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని ఆరోపించారు. జనరంజక పాలన ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని వారంతా టీడీపీ లో చేరినట్లు తెలియజేశారు. అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, జగ్గింశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి మేక శ్రీధర్, మేక ప్రసాద్, గుత్తుల శ్రీనివాసరావు, పెట్ట అభిమన్యుడు, జగ్గింశెట్టి రాఘవులు, ఇళ్ళ ప్రశాంత్, జగ్గింశెట్టి శ్రీను, తదితర్లు పాల్గొన్నారు.

---

## గణనాథుడి ఆశీస్సులు జనులందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్ష**

**ఆలయ కమిటీ పెద్దలు శెట్టి జగదీష్ మాటూరి రంగారావు, సిద్దు ఆద్వర్యంలో వేడుకలు ఏర్పాట్లు పర్యవేక్షణ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆ గణనాథుడి ఆశీసులు జనులందరిపై ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆకాంక్షించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన గణేష్ ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్థానిక నాళం భీమరాజు వీధిలోని ప్రాచీన దేవాలయం శ్రీ లక్ష్మీ సిద్ది గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గణేష్ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గణేష్ చతుర్థి పండుగను వైభవంగా జరుపుకుంటున్నారని అన్నారు. హింద సనాతన ధర్మంలో ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంద న్నారు. గణేశుడు అన్ని అడ్డంకులను తొలగిస్తాడని, ప్రతి కొత్త పని ప్రారంభంలో ,పూజ సమయంలో, ముందుగా వినాయకుడిని పూజి స్తారన్నారు. ఆనందాన్ని కలిగించి..దుఃఖాన్ని తొలగించే బుద్ధిని జ్ఞానాన్ని ఇచ్చే మంగళ మూర్తి గణపతి అని అన్నారు. మాటూరి సిద్ధు మాట్లాడుతూ ఈ దేవాలయానికి 174 ఏళ్ళ చరిత్ర ఉందని ఆనాటి నుంచి ఎక్కడి గణనాథుడు భక్తులచే పూజలు అందుకుం టున్నాడని అన్నారు. ఈ స్వామిని వేడుకుంటే మన కష్టాలన్నీ తొలగి పోతాయన్నారు. స్థానిక టీడీపీ నాయకులు శెట్టి జగదీష్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. 8వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం మహోత్సవం, 9వ తేదీ ఉదయం 10 గంటలకు పెన్నుల పూజ, సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ ఉంటుందన్నారు. 10వ తేదీ ఉదయం 10 గంటలకు మోదకార్చన, 11వ తేదీ ఉదయం 8 గంటలకు గణపతి హోమం, గరిక పూజ, అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు గణపతి కళ్యాణం జరుగుతాయన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకు చందనాభిషేకం, ఉదయం 9 గంటలకు పల్లకి సేవ సాయంత్రం 7 గంటలకు డ్యాన్స్ బేబీ డాన్స్ ఉంటా యన్నారు. 13వ తేదీ ఉదయం 9 గంటలకు కుంకుమార్చన, 14వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారా యణ స్వామి వారి వ్రతాలు, సాయంత్రం 6 గంటలకు పంచామృత అభిషేకం, 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉంజల్ సేవ, 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గణేష్ ఊరేగింపు నిమజ్జనం ఉంటాయన్నారు. 22వ తేదీన భక్తులకు భారీ అన్న సమారాధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది నారాయణరావు, నల్లం ఆనంద్, బ్రింగ్ మళ్ల నారాయణ, డాల్డా మురళి, కొత్త రాజేష్, మోతమరి లలిత, కొపర్తి మురళి, పింకేష్ సోహన్, పెద్దమర్ల బద్రి, నిమ్మలపూడి గోవింద్, ఈఓ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

### పురుషోత్తపట్నం అంగన్వాడి కేంద్రం -1లో

## పౌష్టికాహార వారోత్సవాలు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.పెద్ద లక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవ కార్యక్రమం జరిగింది.బాలింతకు పెట్టే ఆహారం ఆమెకు బలాన్ని ఇచ్చేలా బిడ్డకు సరిపోయినన్ని పోషకాలు అందించేలా ఉండాలనీ, తల్లి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే పాల ద్వారా పోషకాలు బిడ్డకు అంది పాపాయి చక్కగా ఎదుగుతుంది రోగ నిరోధక శక్తి పెరుగుతుందనీ, బాలింతకు ప్రసన్నయ్యాక కొన్ని రోజులు పాటు తేలికగా జీర్ణం అయ్యే బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి పెద్ద లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కి పెద్ద లక్ష్మి, ప్రత్యక్ష (స్వచ్ఛంద సేవా సంస్థ), అంగన్వాడీ టీచర్స్ రామలక్ష్మి, పద్మావతి ఆయా రాలక్ష్మి, పిల్లలు, తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.50 వేల చెక్కును అందజేసిన

## ముగ్గుళ్ళ సర్పంచ్ గెడ్డం తిమ్మయ్య



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గుళ్ళ గ్రామ సర్పంచ్ గెడ్డం తిమ్మయ్య సీఎం రిలీఫ్ ఫండ్‌కు 50 వేల రూపాయలు రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మరి యు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరికి అందజేశారు. కృష్ణాజిల్లాలో విజయవాడ పరిసర ప్రాంతాలలో వచ్చిన వరదలు కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని బాధితుల సహాయార్థం మా వంతుగా ఈ సహాయం చేస్తున్నామని తెలియజేశారు.

జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా

## టి కే విశ్వేశ్వరరెడ్డి నియామకం

- టి.కెను సత్కరించిన రెడ్డి సంఘం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులుగా రాజమహేంద్రి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టి కే విశ్వేశ్వర రెడ్డి కి నియమిస్తూ ఉత్తర్వులు జారీ నేపథ్యం లో ఆయనను రాజమండ్రి తిలక్ రోడ్ లోని రెడ్డి కల్యాణ మండపంలో ది.రెడ్డిస్ కల్చరల్ అసోసియేషన్,రెడ్డి సంఘం ప్రతినిధులు సంయుక్త ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు.

## క్షీణించిన పడాల ఆరోగ్యం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు, అరసం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్ర రావు ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. హార్ట్ స్ట్రోక్‌తో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత వారం రోజుల కిందట జేరిన పడాల వీరభద్రరావు కాలుకు ఏర్పడిన పుండుకు పురుగు పట్టి క్షీణించడంతో 20 శాతం వరకే అవకాశం ఉందని, కాలును తొలగించవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో కాలుకు ప్రమాదం జరగగా ఆ సమయంలో దేవిచౌక్‌లోని బుద్ధుడు ఆర్థోపెటిక్ హాస్పటల్లో ఆపరేషన్ చేయడం జరిగింది. శనివారం ఇప్పుడు కూడా ఈ కేసులో బుద్ధుడు ఆర్థోపెటిక్ హాస్పటల్‌కు అప్పగించడం జరిగింది.

## అయినవిల్లి క్షేత్రంలో ఆలయనృత్యం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రసిద్ధ సిద్ధి వినాయక దేవస్థానం అయినవిల్లిలో నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ పునఃసృష్టిగావించిన ఆలయనృత్య ప్రదర్శన అద్భుత రీతిలో ఘనంగా జరిగింది.అయినవిల్లి సిద్ధి వినాయక గణపతి ఉత్సవాల్లో భాగంగానృత్యోత్సవ ఆరాధనను డాక్టర్ సప్పా నిర్వహించారు. నవ్యశ్రీ,రిషి హాసిని,భువన,దివ్యశ్రీ, ఆశ్రిత, జ్ఞానఅక్షర,శివాని,అక్షర, షణ్ముఖనంది,తేజశ్రీ ఆలయ నృత్యంలో పుష్పాంజలి,సిద్ధి వినాయక స్తోత్రం, పంచభూత ఆవాహనం,శివ పంచముఖలింగ నర్తనం,శ్రీశైల శబ్దం,పలు అన్నమాచార్య కీర్తనలు నర్తించారు.అద్భుత అభినయ నర్తనాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు.ప్రాచీన నృత్య వైభవాన్నికన్నులముందుంచిన రుషితుల్యుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ను ప్రశంసలతో ముంచెత్తారు.దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణరాజు తదితర అధికారులు డాక్టర్ సప్పాను ఘనంగా సత్కరించి,11 మంది నర్తకీమణులకు జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు, స్వామివారి ప్రసాదం, ఆశీస్సులు అందించారు.అనంతరం డాక్టర్ సప్పా శిష్య బృందంతో ముక్తేశ్వరం శివాలయంలో కూడా నృత్యారాధనగావించి శివలింగాభిషేకం చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు డాక్టర్ సప్పాతో పాటు నర్తకీమణులను సత్కరించారు. ఒకేరోజు రెండు ఆలయాల్లో నృత్యారాధన గావించిన నాట్య పండితుడు సప్పా దుర్గాప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్

# నూతన భవనం ప్రారంభోత్సవం

- వజ్రోత్సవం జోడించిన వేడుకలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ది రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ బిల్డింగ్ ట్రస్ట్ నూతన భవన ప్రారంభోత్సవంతో పాటు చాంబర్ వజోత్సవ వేడుక సంయుక్తంగా ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు), రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్యచౌదరి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని, నూతన భవనం ప్రారంభించి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ 2019-2024 పాలకవర్గ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జవ్వార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి గౌరవ కార్యదర్శి మద్దుల మురళీకృష్ణ స్వాగతం పలికారు.ఛాంబర్ పూర్వాధ్యక్షులు అశోక్ కుమార్ జైన్ ఛాంబర్ చేపట్టిన ఉద్యమాలు, సాధించిన విజయాలు వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గల ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కి నూతన భవనం నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. ఎంతోమంది ప్రముఖులు ఛాంబర్ కి నాయకత్వం వహించి వర్తక సమస్యల పరిష్కారంలో కృషి చేశారని ఆయన అన్నారు. ఛాంబర్ వార్షిక సావనీర్ ని ఎంపీ పురందేశ్వరి ఆవిష్కరిస్తూ, వర్తకుల సమస్యల పరిష్కారంలో ఛాంబర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నా రు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ వర్తకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఛాంబర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ నూతన భవనం నిర్మించుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. వర్తకులతో తనకు ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. ఛాంబర్ పూర్వాధ్యక్షులు కొల్లేపల్లి శేషయ్య, పొలసానపల్లి హనుమంత రావు,ఆకుల వీర్రాజు,బాలనాగు బలేష్ గుప్తా,దొండపాటి సత్యంబాబు, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనకాల రాజా, వెత్సా బాబ్జి, మండవిల్లి శివ,ఎ.పి. ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జిల్లా ఛైర్మన్ బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, ప్రముఖ వ్యాపారులు సర్వశ్రీ కంటిపూడి సర్వారాయుడు, కూర్మదాసు ప్రభాకరరావు,మాటూరి రంగారావు, చెరుకూరి కృష్ణాజీ, జాంపేట కో- ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ బొమ్మన జయకుమార్, ఇన్నీసుపేట బ్యాంకు ఛైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు, ఛాంబర్ మాజీ గౌరవ కార్యదర్శి కోడూరి శాంతారామ్ (కె.వి.ఎస్.), ఎస్.వి.జి. మార్కెట్ కార్యదర్శి మద్దాల రవిశంకర్, ఐరన్ మర్చంట్స్ తొంటేపు వెంకట రామలింగ స్వామి, సినీ ఎగ్జిబిటర్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. ఛాంబర్ కార్యవర్గం మద్దు సతీష్, ,వలవల దుర్గాప్రసాద్ (చిన్ని), రాయుడు వెంకటస్వామి (బాజ్జీ), యక్కల వీర నాగేశ్వరరావు, పొట్లూరి రామమోహనరావు, కోటంశెట్టి సత్యనారాయణ (కె.ఎస్.బాబు), లక్కోజు వీరభద్రరావు, క్షత్రియ బాల సుబ్రహ్మణ్యం సింగ్, కురగంటి సతీష్, నిమ్మలపూడి గోవింద్, పలువురు వర్తకులు, తదితరులు పాల్గొన్నారు.

గోకవరం బస్టాండ్ నాగదేవి ఆటో రిక్షా ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# వినాయక చవితి వేడుకలు

- గణపతిని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, చల్లా శంకరరావు, రెడ్డి మణి,కాతేరు సాం బాబు దర్శనం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర శ్రీ నాగదేవి ఆటో రిక్షా ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన విజయలక్ష్మి గణపతి ఆలయం దగ్గర వినాయక చవితి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 16 వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ ఉదయం గణపతి హోమం చేసారు. ఆలయాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు, వైస్ ఛైర్మన్ పోలాకి పరమేష్, సూరంపూడి శ్రీహరి, పిల్లి శ్యాం, తదితరులు సందర్శించారు. ఈసందర్భంగా చల్లా శంకరరావు మాట్లాడుతూ ఇక్కడ ప్రతియేటా వైభవంగా ఉత్సవాలు చేస్తుంటారని, అలాగే ఈ ఏడాది కూడా చేస్తుండడం అభినందనీయ మన్నారు. పెళ్లి చేసినా,వేడుక చేసినా, వ్యాపారం ప్రారంభించినా, ఇలా ఎవరు ఏ పనిచేసినా, ఏ కార్యక్రమం తలపెట్టినా మొట్టమొదటి సారిగా గణపతి పూజతోనే మొదలు పెట్టడం మన సంప్రదాయంలో భాగంగా వస్తోందని గుర్తుచేసారు. వినాయకుడిని పూజించడం ద్వారా ఏ కోరిక అయినా సరే నెరవేరుతుందని అన్నారు. అందుకే పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా ,అన్నిచోట్లా గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తుంటారని చల్లా శంకరరావు చెప్పారు. రాజమండ్రి, పరిసర ప్రాంత వాసులకు గణపతి కరుణ కటాక్షాలు ఉండాలని, అందరూ సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రెడ్డి మణి మాట్లాడుతూ గత 18ఏళ్లుగా ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇది 19వ సంవత్సరమని చెప్పారు. ఈ వినాయకుడిని ప్రతిరోజూ వందలాదిమంది ప్రయాణికులు దర్శించుకుంటారని తెలిపారు. గడిచిపోయిన దురదృష్టకర రోజులు మళ్ళీ రాకుండా కార్మికులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాక్షించారు. అధ్యక్షుడు పోతుల నాగశ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు 170మంది ఆటో డ్రైవర్లం కల్సి ఒకే కుటుంబంగా ఉంటూ ఈ ఉత్సవాలు చేస్తున్నామని తెలిపారు. ఈ తొమ్మిదిరోజులు నిత్య పూజలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. 16వ తేదీన అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.బాబి, ఉపాధ్యక్షుడు సూరిబాబు, రమేష్, బాలు, మురళి, ఉత్సవ కమిటీ కె మురళి ప్రసాద్, రత్నగిరి, గణేష్, సుబ్రహ్మణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్‌చే ఆర్థిక సాయం



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం గొంది గ్రామంలో నివసిస్తున్న బర్రి చక్రవర్తి కుమార్తె బర్రి దుర్గాభవాని ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో కాకినాడ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్నారు. దుర్గభవాని నిరుపేద కుటుంబానికి చెందినదిగా గుర్తించి ఆమెకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఆలోచనతో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు 20000/- వేలు రూపాయలు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి జంపన బుజ్జిరాజు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొంది గ్రామ సర్పంచ్ దొండపాటి రవికుమార్,బోనం రాజు, తాడి సహదేవ్, ఆటారం మాస్టర్, మధు రాజు, మరియు గ్రామాల్లోని పెద్దలు పాల్గొని వెంకట రామరాజు చేస్తున్న సేవలను కొనియాడారు. వైద్యం నిమిత్తం బర్రి దుర్గాభవాని కుటుంబ పరిస్థితుల్ని గమనించి సహాయం చేసిన వెంకట రామరాజు కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితుల సహాయక చర్యలలో పాల్గొన్న

## బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయక చర్యలలో భాగంగా రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి 60వ డివిజన్ ప్రజలకు పాల ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్స్ ప్యాకెట్లు ఆహార ప్యాకెట్లు ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది. ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తోంది, త్వరలోనే పరిస్థితులన్నీ చక్కబడతాయని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది.

## గ్రామాల్లో ప్రజారోగ్య రక్షణకు చర్యలు

ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన గ్రామాల్లో ప్రజారోగ్యంకు ఎటువంటి సమస్యలు లేకుండా నీరు నిలువ లేకుండా చూడాలని, దోమల మందు పిచికారీ, ఫాగ్గింగ్, నిత్యం త్రాగునీరు క్లోరినేషన్, ఫీవర్ సర్వే నిర్వహణ వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ సత్యనారయణ, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, రామచంద్ర మూర్తి, జ్యోతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

రాజోలు శ్రీ చైతన్య కళాశాల

## గుర్తింపు రద్దు చేయాలి

- పిడిఎస్‌యు డిమాండ్

**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వేలాది రూపాయలు ఫీజులు పేరుతో దోచుకుంటూ విద్యార్థుల మధ్య సంఘర్షణ సమస్యలు పరిష్కరించకుండా ఒక కులానికి వత్తాసు పలుకుతూ దళిత విద్యార్థుల పట్ల కుల వివక్షత చూపుతూ కుల ఘర్షణలకు రెచ్చగొడుతున్న రాజోలు శ్రీ చైతన్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలని సమగ్ర విచారణ జరిపి దళిత విద్యార్థి పై దాడి చేసిన రాజోలు శ్రీ చైతన్య కళాశాల ఏవో పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ సాపే రమేష్ డిమాండ్ చేశారు

## శిధిలావస్థలో ప్రైమరీ స్కూల్

- పరిశీలించిన బోడసకుర్రు సర్పంచ్ విజయలక్ష్మి
- ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళతా





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల బోడసకుర్రు పాలెం ప్రైమరీ స్కూల్ శిధిల వ్యవస్థలో ఉండటం వలన విద్యార్థులు చదువుకోవటానికి తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారు.స్కూలు బిల్డింగ్ నుండి పెచ్చులు ఊడిపడుతుండడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను స్కూలుకు పంపించడానికి భయపడుతున్నారు .ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి దృష్టికి స్థానికులు తీసుకు రావడంతో సర్పంచ్ విజయలక్ష్మి స్కూలు పరిశీలించారు. ఉన్నత అధికారుల దృష్టి తీసుకుని వెళ్తానని పరిష్కారం చేయిస్తానని ఆమె అన్నారు.

## వరద బాధితుల సహాయార్థం గ్రామస్తులు
# రూ. 35,000/- రూపాయలు భారీ విరాళం

**విరాళం చెక్కును రాజానగరం ఎమ్మెల్యే బత్తులకు అందజేత**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపు మేరకు కృష్ణాజిల్లా విజయవాడ వరద బాధితుల సహాయార్థం మునికూడలి ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఆ గ్రామస్తులు అందరూ కలిసి సీఎం సహాయనిధికి మునికూడలి గ్రామం తరపున ఎన్డీఏ నాయకులు అందరూ కలిసి రూ. 35,000/- రూపాయల చెక్కును అందజేసారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు చెక్కు అందజేసినవారిలో ఎన్డీఏ సానపల్లి వెంకటరామరావు, యలమాటి రామకృష్ణ, చిట్టూరి రంగా రావు ,కవల సురేష్, మల్లి మోహన్ , గారపాటి శ్రీనివాస్ ,బండారి రాజేష్ , బోడుగు ప్రసాద్,నాయకులు మరియు ఇతర నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## విజయవాడ బాధితులకు
# అండగా ఎన్డీఏ ప్రభుత్వం

**ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోమవారం విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచి తన వంతు సహాయక చర్యలను అందిస్తున్నానని తెలిపారు. ఈ మేరకుబాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ, శానిటేషన్ నిర్వహణ, ప్రజా సమస్యలు తెలుసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## పురుషోత్తపట్నంలో వైద్య సిబ్బందిచే
# ఇంటింటా ఫీవర్ సర్వే



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో వైద్య సిబ్బందిచే ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వ్యాధులు ప్రబలుతున్న తరుణములో ప్రజలు జాగ్రత్త వహించాలని తెలియజేస్తూ, ప్రతి ఇంటికి వెళ్లి వారిఆరోగ్య పరి స్థితిని తెలుసుకుంటూ,మందులు ఉచితంగా ఇస్తూ వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ జ్యోతి, ఆశాలు ఎస్.వెంకటలక్ష్మి, జి.వెంకటలక్ష్మి డి.మేరి పాల్గొన్నారు.

## మానసిక స్థితి సరిగా లేక
# గోదావరిలోకి దూకి ఆత్మహత్య

**వ్యక్తిని రక్షించిన పోలీస్ సిబ్బంది**

**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మానసిక స్థితి సరిగా లేక ఆత్మహత్య చేసుకునేందుకు జొన్నాడ - రావులపాలెం గౌతమి గోదావరి వంతెన వద్దకు వచ్చిన కడియం మండలం పొట్టిలంక గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి మణికుమార్ అనే వ్యక్తిని ఆలమూరు పోలీసులు రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు ప్రకారం మణికుమార్ కు మానసిక స్థితి సరిగా లేక గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో గోదావరి వంతెన పై కాలినడకన సంచారిస్తుండగా విషయం తెలుసుకున్న రూరల్ సిఐ విద్యాసాగర్ హైవే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించారు.స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నెహ్రూ,హైవే పోలీస్లు వెన్నేటి సాయికుమార్,జి.వి.ఎస్.ఎన్ మూర్తి కలిసి పరిసర ప్రాంతాలను గాలించి ఆత్మహత్యకు యత్నిస్తున్న వ్యక్తిని అడ్డుకున్నారు. పోలీసులు అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.సిఐ విద్యాసాగర్ కు,ఆలమూరు పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా నాయకుడు
# నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ఏడాది

- టెర్రరిస్టు పాలనను తలపించేలా అయిదేళ్ల వైసీపీ పాలన
- జిల్లా టీడీపీ అధ్యక్షురాలురెడ్డి అనంతకుమారి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని, నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అన్నారు. మాట్లాడుతూ చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారనీ ఆమె గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని దేశవ్యాప్తంగా మద్దతు పలికారని అన్నారు. సుమారు 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల 12 గంటల పట్టిందని ఆమె అన్నారు.4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని నారా చంద్రబాబునాయుడును జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోందని ఆమె చెప్పారు.ఈరోజు యావత్ తెలుగుజాతి మరిచిపోలేని రోజని గుర్తుచేశారు.ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమం గా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని



అన్నారు.సైకో తీరుకు నిరసనగా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరూ స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి నిరసన చెప్పటారని అన్నారు.అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే అక్రమ అరెస్టుగా అయిదేళ్ల వైసీపీ పాలన సాగించిందని చెప్పారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారని న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారని ఆమె గుర్తు చేశారు.

వైసీపీ అవినీతి,అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని అన్నారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం గర్వకారణం. అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలియజేశారు.

## కోనసీమ ప్రాంతం
# ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

**- కాలువలు, చెరువుల వెంబడి ఆక్రమణలు తొలగించాల్సిందే**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కోనసీమ ప్రాంతం ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కాలువలు, చెరువుల వెంబడి ఆక్రమణలు తొలగించాల్సిందేనని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి కోరారు.విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలకు పల్లపు ప్రాంతాలు జలమయం కావడం చూస్తున్నాం చెరువులు కబ్జాలకు గురి కావడం, కాలవలు వెంబడి ఆక్రమణలు పెరిగిపోవడంతో నీరు పారక సమీప ప్రాంతాలు జలమయం అవ్వడం రాష్ట్రంలో కళ్ళెదుట కనిపిస్తోంది చుట్టూ గోదావరి, బంగాళాఖాతం మధ్యలో ఉన్న కోనసీమ అంతటా ప్రధాన పంట కాలువలు,బోదెలు, చెరువులు ద్వారా నీటి ప్రవాహం కొనసాగుతోంది దశాబ్దాల కాలంగా చెరువులు నివాస స్థలాలుగా మారడం, పంట కాలువలు వెంబడి అక్రమ కట్టడాలతో కుదించుకు పోయాయన్నారు పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయని,కొత్తపేట నియోజకవర్గంలో ర్యాలీ గ్రామం నుండి



రావులపాలెం, కొత్తపేట మీదుగా గంటి పెదపూడి వద్ద గోదావరిలో కలుస్తున్న 14 కిలోమీటర్ల పొడవు కలిగిన మురుగు కాలువ కుంచించుకు పోయిందన్నారు పంట కాలవల్లో గృహాలకు సంబంధించి మురుగుదొడ్లు మురుగునీరు గొట్టాల ద్వారా కలిపేస్తున్నారని,పంట కాలువలు అన్ని కాలుష్యం బారిన పడ్డాయన్నారు. కోనసీమ శివారు ప్రాంతాలకు నీరందించే ఈ కాలువలు మురుగునీరుతో విషతుల్య మవుతున్నాయని, రాష్ట్రంలో పరిస్థితిని గుర్తించి ఇప్పటికైనా అధికారులు మేల్కొని కాలువలు వెంబడి ఆక్రమణలు తొలగించాలని కోరారు.. తూడు, గుర్రపు డెక్కతో నిండిన కౌసికను ప్రక్షాళన చేయడంతో పాటుగా ఆధునీకరించాలని, మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలన్నారు ఆక్రమణలకు గురైన చెరువులను కాపాడే ప్రయత్నం చేయాలని కోనసీమ ముంపు బారిన పడకుండా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అక్కినేని శతజయంతి సభలో జిత్ మోహన్ మిత్రకు సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శోభన్ బాబు కల్చరల్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నట సామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా "ఇది మేఘ సందేశమో అనురాగ సంకేతమో" పేరిట స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర జిత్ మోహన్ మిత్ర కళావేదిక దగ్గర ఆదివారం సాయంత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంగీత సంస్థల పితామహులు, ఆంధ్ర కిషోర్ కుమార్, సినీ నటులు, గాయకులు, న్యాయవాది శ్రీపాద జిత్మోహన్ మిత్ర, ముద్రగడ ఏసుబాబు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.వి.ఎస్.కృష్ణారావు విచ్చేసారు. ఈసందర్భంగ జిత్ మోహన్ మిత్రకి చిరు సత్కారం చేసారు. అనంతరం జూనియర్ అక్కినేని నాగేశ్వరరావు (డూప్ డాన్సర్) సామ్రాట్ కృష్ణారావు , జూనియర్ నాగార్జున లతో సినీ డూప్ డ్యాన్స్ లు వేశారు. మైక్రో సాఫ్ట్ ఎక్స్ సీనియర్ మేనేజర్ మాటూరి సుధాకరరావు, బిఎస్ ఎన్ ఎల్ ఏజీఎం మాటూరి శారదాదేవి, సీతారామమూర్తి, గంగాధరం, తదితరులు హాజరయ్యారు. పేదలకు చీరలు పంపిణీ చేసారు. ఔత్సాహిక గాయకులు అలీ మదార్షా, బిహెచ్. రామకృష్ణ, బట్ట సత్యనారాయణ, బట్ట బ్రహ్మం, బి. దేవకుమార్, యు.




బాలసుబ్రహ్మణ్యం, గోవింద్, బాబ్జి , ఏ.వి.రమణ, పి. భద్రరావు, ఎమ్.సిద్ధార్థ (సాయరిచయం), భారతి, కృష్ణవేణి, ప్రభ, లలిత కుమారి, చాగంటి లలిత, శ్రీదేవి, చిన్నారి, ఎన్.గోపాలకృష్ణ (తొలిపరిచయం) గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమానికి శోభన్ బాబు కల్చరల్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షులు దొండపాటి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి బట్ట బ్రహ్మం స్వాగతం పలికారు. గౌరవ అధ్యక్షులు ఆదిత్య ప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## శ్రీశ్రీ విఘ్నేశ్వర కేటరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
# 29వ వినాయక చవితి మహోత్సవం

- ఏడు వేల మందికి అన్న సమర్పణ
- స్వామి వారి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆనం కళా కేంద్రం ఎదురుగా శ్రీ శ్రీ విఘ్నేశ్వర కేటరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29వ వినాయక చవితి మహోత్సవం వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా ఉత్సవాల్లో భాగంగా సుమారు ఏడువేల మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్ హాజరయ్యారు.ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ శ్రీ విఘ్నేశ్వర కేటరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఈ సందర్భంగా ఉత్సవ కమిటీని అభినందిస్తున్నా, ప్రతియేటా అన్నదాన కార్యక్రమాన్ని ఒకేరోజు ఏడు వేల మందికి భోజనం పెట్టడం భక్తి శ్రద్ధలతో పాటు సేవలు నిర్వహించడం



చూస్తూ ఉన్నాం, రాష్ట్ర భక్తులందరికీ వినాయకుడు ఆశీస్సులు కలగాలని కోరారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నాం, ఒకప్పుడు చిన్నగా మొదలుపెట్టిన ఈ కార్యక్రమం ఈరోజు వేల మందికి భోజనం పెట్టగలుగుతున్నామని, విశాఖపట్నం హుదూద్ తుఫాన్ విపత్కరమైన సమయంలో కూడా మా అసోసియేషన్ తరపున అక్కడికి చేరుకుని ఎన్నో వేల మందికి భోజనాన్ని అందించామని, కేటరింగ్ వర్కర్స్, హెల్పర్స్, అసోసియేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమంలో నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు తూనిగట్ల సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు విజయకుమార్, ట్రెజరర్ నాగరాజు,జాయింట్ సెక్రటరీ సత్యన్నారాయణ,దుర్గాప్రసాద్, రాజు, మధు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాన్ని సందర్శించి
# బాధితులను పరామర్శించిన బత్తుల

**- మెరుగైన వైద్యసేవలు అందించండి**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కారణంగా శ్రీరంగపట్నంలోని పలు ప్రాంతాలకు ముంపు పోటెత్తింది. సోమవారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శ్రీరంగపట్నంలోని ముంపు ప్రాంతాలను సందర్శించి, ముంపు నివారణకు అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. బాధితులకు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి వెళ్లి, బాధితులను పరామర్శించి అధికారులు ఏర్పాటు చేస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల నుంచి వస్తున్న వరదలు కారణంగా గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా మెరుగైన త్రాగునీరు, పారిశుధ్య నివారణపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గ్రామంలో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే వరదల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీరంగపట్నం బురద కాలవలో పూడికతీతలు తీయించామని, తద్వారా ముంపును చాలావరకు నివారించగలిగేమన్నారు. ఎప్పుడు వరదలు వచ్చినా శ్రీరంగపట్నం మునగాల, కాపవరం, గుమ్ములూరు, బుచ్చిం పేట, కూనవరం తదితర గ్రామాలు తీవ్రంగా ముంపుకు గురవుతున్నాయని దీనిని పూర్తిగా నివారించేందుకు త్వరలోనే తుర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీం పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల పెద్దమ్మాజీ రమణ, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, మేడిశెట్టి శివరాం, తన్నీరు తాతాజీ, ఎర్రంశెట్టి పోలా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న కాకినాడలో
# కులగణన రౌండ్ టేబుల్ సమావేశం

**బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కుల జన గణనపై కాకినాడలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం**



**కాకినాడ జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఈనెల 15వ తేదీన కాకినాడలో కుల జన గణన అంశంపై బీసీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిపై చర్చ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈసమావేశనికి బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు సుబ్బు బాయ్ అధ్యక్షత వహించగాఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ తంతడి కిరణ్ కుమార్,జిల్లా జనరల్ సెక్రెటరీ కండవెల్లి లోవరాజు,జిల్లా ట్రెజరీ సాధనాల రాజు,పెద్దాపురం నియోజకవర్గం ఇన్చార్జి పెయ్యల అరుణ్,పిఠాపురం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి బుల్లి రాజు,జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అపురూప్ హాజరైనారు. కాకినాడ జిల్లా లోని బీసీ సంఘం నాయకులకు బీసీ సోదరులకు ఇదే మా ఆహ్వానం మేరకు 15వ తేదీన జరగబోవు బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓడలరేవు ఓఎన్జిసి ఫైర్

- డిపార్ట్మెంట్‌లో ఘనంగా వినాయకచవితి వేడుకలు...
- గణపతుడిని ఉరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేసిన ఫైర్ డిపార్ట్మెంట్ యువత

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు ఓఎన్జిసి ప్లాంట్ లో ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మూడు రోజులు పాటు ఆ వినాయకుడి కి దూప దీప నైవేద్యలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి మూడవ రోజు ఆ విగ్నేశ్వరుడిని భారీ ఊరేగింపుగా , డీజీ సౌండ్ సిస్టమ్ తో తీసుకుని వెళ్లి దగ్గరలో ఉన్న సముద్రం లో సోమవారం నిమజ్జనం చేయడం జరిగింది.ఫైర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తూ వినాయక చవితి ఇంత గ్రాండ్ గా చేసుకోవడం చాలా ఆనందం గా ఉందని ఓడలరేవు ఫైర్ యువత తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పలువురు ఓఎన్జిసి అధికారులు, ఫైర్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ సఖినేటిపల్లిలో మాల నాయకులు నిరసన





**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి రాజ్యాంగాన్ని విస్మరించి ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలల న్యాయ పోరాట సమితి,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు సఖినేటిపల్లి మండల జేఏసీ అధ్యక్షుడు తాడి సహదేవుడు ఆధ్వర్యంలో సోమవారం సఖినేటిపల్లి తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సఖినేటిపల్లి మూడు తూముల దగ్గరనున్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించి ర్యాలీగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సఖినేటిపల్లి తాసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న నాయకులు తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తాసీల్దార్ కు మెమోరాండం ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణపై అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడమనేది సరైనది కాదన్నారు.సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుపై దేశవ్యాప్తంగా ఎస్సీ సామాజిక వర్గాలలో తీవ్రమైన గందరగోళం నెలకొందని మాజీ ఎమ్మెల్యే రాపాక తెలిపారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ ద్వారా న్యాయపోరాటం చేస్తామని జేఏసీ కోర్ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమండల చిట్టిబాబు, తోటే ప్రతాప్, రాపాక మహేష్, సరేళ్ళ విజయప్రసాద్, చింతా రాజాబాబు, నల్లి శివ కుమార్, ఈద రవిరెడ్డి, చొప్పల మత్తయ్య,తాడి రవింద్ర,నక్కా సంజయ్, నల్లి డేవిడ్, కుసుమ చింటు,తోటే రాజేష్, యేల్లమెల్లి కిషోర్,గెడ్డం నెహేమ్యా,గెడ్డం డేవిడ్, కొల్లాబత్తుల అశోక్, గొళ్ళమండల బాషా,డొల్లా మార్టెన్,చింతా ప్రసాద్, సరేళ్ళ ప్రసన్నకుమార్, జిల్లెళ్ళ రవింద్ర,గూటం రాజేష్,చొప్పల శేఖర్,నల్లి బన్ను,జిల్లెళ్ళ చిట్టిబాబు,నల్లి సురేంద్ర, చింత శరత్ కుమార్, చొప్పల డేవిడ్,కందికట్ల సమ్సోను,నల్లి బాలకృష్ణ, చింతా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాముని 60వ పుట్టినరోజు సంబరాలు

- వేదపండితులఆశీర్వచనాలు
- అభిమానుల కోలాహలం
- రాజకీయ ప్రముఖులు,మిత్రులు , శ్రేయోభిలాషుల సత్కారాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక లలితనగర్‌లో ఏ పి ఐ ఐ సి మాజీ చైర్మన్ శ్రీఘాకుళపు శివరామ సుబ్రమణ్యం 60వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దీంతో అయన నివాసం వద్ద అభిమానుల సందడి నెలకొంది. ముందుగా స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపం లో పలువురు వేదపండితుల వేద మంత్రాలతో ఆయన కుటుంబానికి ఆశీర్వచనాలు అందించారు. 60 కేజీల కేక్‌ను శివరామ సుబ్రమణ్యం దంపతులతో రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా కట్ చేయించారు. పలువురు ప్రముఖులు,రాజకీయ నేతలు ఆయనకు తలపాగాతో, శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. శివరామ సుబ్రహ్మణ్యం దంపతులను గజమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. రిలయన్స్ శ్రీను, ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షులు కుసుమంచి సుబ్బరాయులు,ఆదర్శ విద్యా సంస్థలు అధినేత ప్రగళ్లపాటి, ఛాంబర్ ట్రస్టీ బోర్డు కార్యదర్శి కె కె అర్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ అధినేత కనకాల రాజా, జాంపేట అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ప్రసాదుల హరినాథ్, కోట్ల కనకేశ్, తవ్వా రాజా, నందూరి సుబ్బారావు, సత్యవరపు గోకుల మురళి, బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, శిఘా కొల్లి సీతారామాంజనేయులు, సత్యవరపు సత్యనారాయణమూర్తి, వంకాయల శ్రీనివాసరావు, వైఎంవిఏ అధ్యక్షుడు మైలవరపు శ్యామలరావు,మాజీ కార్పొరేటర్లు బూరాడ కృష్ణమాధురి, ఇసుకపల్లి శ్రీనివాస్,7వ వార్డ్ ఇంచార్జి బురిడీ త్రిమూర్తులు, నామన వాసు, కోట రెడ్డి, బొట్ల సురేష్, గ్రంధి నానబ్బులు, నాళం రోశయ్య, దూర్వాసుల సత్యనారాయణ, కుక్కా తాతబ్బాయి, రెగుళ్ళ బాల శ్రీధర్,పేపర్ మిల్ దాస్, 47వ వార్డ్ ఇంచార్జి కస్సే రాజేష్,అడపా అనిల్,మొహమ్మద్ గౌస్, జాగు సతీష్, పీయూష్ అగర్వాల్, ఇండస్ విజన్ తెలుగు దినపత్రిక ఎడిటర్ రాజు, నిఘా తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రవి, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# మాజి ముఖ్యమంత్రి జగన్‌పై మంత్రి సుభాష్ తీవ్ర విమర్శలు

- టెర్రరిస్ట్ పాలను తలపించేలా గత ఐదేళ్ల వైసిపి పాలన కొనసాగింది : మంత్రి సుభాష్
- ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ఏడాది
- న్యాయం గెలిచింది: మంత్రి సుభాష్






**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నేటికీ ఏడాది పూర్తయిందని అన్నారు.చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం,సామాజిక న్యాయం ధ్యేయంగా పాలనతో,నీతి, నిజాయితీ,చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత స్థానం ఉండటంతో చంద్రబాబు అక్రమ అరెస్టు ను వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారని తెలియజేసారు. అలానే అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం కూడా ప్రకటించాయి గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా మద్దతు తెలపడంతో పాటు సుమారు 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేసారని మంత్రి సుభాష్ అన్నారు.విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టిందని,అరెస్టు అయిన ఏరాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే చంద్రబాబు అంటే ఏంటో మరో సారి నిరూపించారాని అన్నారు. అలానే చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదని,రికార్డుల ను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమవుతున్నదని, అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుందని హైకోర్టు వ్యాఖ్యానించిందని మంత్రి సుభాష్ తెలియజేసారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని నారా చంద్రబాబునాయుడు ని మాజి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోందని,ఈరోజు యావత్తు తెలుగు జాతి మరిచిపోలేని రోజని,ఏ తప్పూ చేయకపోయినా అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శలు చేశారు. జగన్ సైకో తీరుకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారందరూ స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేసేలా చేశారని అన్నారు.అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే,నిలదీస్తే అక్రమ అరెస్టుగా అయిదేళ్ల వైసీపీ పాలన సాగిందని అన్నారు. జగన్ డైరెక్షన్ తో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబునాయుడు నాటి డిఐజి కొల్లి రఘురాంరెడ్డి వేలాదిమంది పోలీసులను తరలించి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసినప్పుడు రోడ్ల మీదకు వచ్చిన ప్రజలపై కూడా పోలీసులు లాఠీలతో దాడులు చేశారని గుర్తు చేశారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 70 దేశాల్లో తెలుగు ప్రజలు ఉప్పెనల నిరసన తెలియజేశారన్నారు. అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని,ఆతర్వాత రూ.300 కోట్లు అని,ఆ తర్వాత రూ.30 కోట్లు అని చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేకపోయారని వైసిపి పై విరుచుకుపడ్డారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారని అన్నారు.వైసీపీ అవినీతి అరాచకాలకు అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రను నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పునిచ్చారన్నారని ఈ సందర్భంగా తెలియజేసారు. జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ని లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్,ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారని అన్నారు.ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబునాయుడు పై 12కు పైగా తప్పుడు కేసు నమోదు చేశారని,విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురాంరెడ్డి,చంద్రబాబు నాయుడు,లోకేష్ వేధించడమే లక్ష్యంగా పనిచేశారని,సిట్ ఇన్చార్జిగా రఘురామిరెడ్డి నియమించి ఫైబర్ నెట్ స్కిల్ అమరావతి కేసుల్లో టిడిపి నేతలను వేధించేందుకు పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. అందుకే అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది.వృద్ధాప్య పింఛన్ 4 వేల రూపాయలుకు పెంచడం,16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ,స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు,అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి,పోలవరం నిర్మాణం,ప్రకృతి విపత్తుల సమర్థ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టిందన్నారు.అయిదేళ్ల జగన్ పాలన, లూటీలు,నేరాలు, కక్షలకు,కార్పణ్యాలతో కాలం వెళ్లబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతోందనీ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

## విజయవాడ వరద బాధితులకు అమలాపురం కుర్రోడు గౌతమ్ ఫుడ్ కిట్స్ పంపిణి

- పలువురి నుండి అభినందనలు పొందుతున్న గౌతమ్: అమలాపురం నియోజకవర్గం..












**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామస్తుడు కొల్లు గౌతమ్ ఆధ్వర్యంలో విరాళాలు అలాగే ఇతర తిను బండరాలను దాతలనుండి సేకరించి విజయవాడ వరద బాధితుల కు పంపిణి చెయ్యడం జరిగింది. ఇందులో భాగం గా రాష్ట్ర నలుమూలల నుండి దాతలు స్పందించి విరాళాలు కొల్లు గౌతమ్ కి అందించడం జరిగిందని అలాగే బుధవారం 4వ తేదీన అమలాపురం గడియారస్థంభం సెంటర్ వద్ద దాతలనుండి వస్తు రూపేనా విరాళాలు సేకరించి వాటికీ ఆధానం గా సేకరించిన డబ్బులతో పది రకముల ఇన్స్టాంట్ ఫుడ్ ను ఒక కిట్ లా రూపొందించి 1500 వందల కుటుంబాలకి అందించడం జరిగిందని గౌతమ్ తెలిపారు.ఈ కిట్ లో, 500 ఎం ఎల్ టెట్రా మిల్క్ ప్యాక్, పది చపాతీ తో గల ఒక ప్యాక్, రెండు క్రీమ్ బన్, కొవ్వొత్తులు, అగ్గి పెట్టె, రెండు చిన్న బిస్కెట్ పాకెట్స్, 24 ఉస్మానియా బిస్కెట్ గల ఒక ప్యాక్, ఒక ఆపిల్, రెండు లిటీర్స్ వాటర్ బాటిల్స్, ఒక బ్రెడ్ ప్యాక్ మరియు రస్క్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ వితరణలో కొన్ని ఒడిద్దుడుకులు ఎదురుకొన్న విజయవాడ లో ఏ ప్రాంతం లో అయితే జనాలకి ఫుడ్ అందట్లేదో అటువంటి ప్రదేశాలను గుర్తించి ఫుడ్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విజయవాడ లో సింగినగర్, బొంబాయి కలనీ, పాయకరావు కాలనీ, అలాగే తోట వారి స్ట్రీట్ లో ఈ వితరణ విజవంతం గా పూర్తి చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో గౌతమ్ కి తోడుగా అయన బావగారు లోవరాజు , అలాగే ఆయన ఫ్రెండ్ వెంకీ, తనకు తమ్ముడు లాంటి పల్లం గ్రామానికి చెందిన రాజు తమ సేకరణ నుంచి వితరణ వరకు, సహకరించడం జరిగిందని , అలాగే కొల్లాటి రాజకుమార్ భీమవరం నుంచి తన సహాయం సహకారాలు అందించడం జరిగిందని గౌతమ్ ఆనందాన్ని వ్యక్తం చేసారు. అలాగే ఈ కార్యక్రమం విజవంతం గా నిర్వహించడం లో గౌతమ్ కి సహకరించిన రాష్ట్ర నలు మూలల నుంచి స్పందించిన దాతలకు అలాగే తమ వంతు సహాయం సహకారాలు అందించిన అమలాపురం వాసులకు గౌతమ్ మరియు తనతో ఉన్న బంధువులు స్నేహితులు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయండం జరిగింది.ఇంత మంచి మానవత్వం తో సేవా కార్యక్రమాలు చేస్తున్న గౌతమ్ ని పలువురు అభినందిస్తున్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

- నాళాం భీమ రాజు వీధిలో కళ్యాణంలో శెట్టి జగదీష్ దంపతులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక నాళం భీమరాజు వీధిలో వేంచేసియున్న 174 ఏళ్ల శ్రీ లక్ష్మి సిద్ధి వినాయక ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం విద్యార్థులకు పెన్నుల పూజ చేయగా రాత్రికి సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు శెట్టి జగదీష్ శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణంలో పాల్గొని దంపతులు పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో పాకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కాగా 10వ తేదీ ఉదయం 10 గంటలకు మోదకార్చన, 11వ తేదీ ఉదయం 8 గంటలకు గణపతి హెూమం, గరిక పూజ, అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు గణపతి కళ్యాణం జరుగుతాయన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకు చందనాభిషేకం, ఉదయం 9 గంటలకు పల్లకి సేవ సాయంత్రం 7 గంటలకు డ్యాన్స్ బేబీ డాన్స్ ఉంటాయన్నారు. 13వ తేదీ ఉదయం 9 గంటలకు కుంకుమార్చన, 14వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు, సాయంత్రం 6 గంటలకు పంచామృత అభిషేకం, 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉంజల్ సేవ, 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గణేష్ ఊరేగింపు నిమజ్జనం ఉంటాయన్నారు. 22వ తేదీన భక్తులకు భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాటూరి రంగారావు, మాటూరి సిద్ధార్థ, మద్ది నారాయణరావు, నల్లం ఆనంద్, బ్రింగ్‌మళ్ల నారాయణ, డాల్డా మురళి, కొత్త రాజేష్, మోతమరి లలిత, కొపర్తి మురళి, పింకేష్ సోహన్, పెద్దమర్ల బద్రి, నిమ్మలపూడి గోవింద్, ఈటి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ (శ్రీలంక) ఇంద్రనగర్‌లో

# వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

- త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇళ్ల పట్టాలను అందజేస్తుంది
- ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులు అందిస్తున్నాం
- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 20 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇళ్ల పట్టాలను త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లబ్ధిదారుకు అందజేయడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. సోమవారం స్థానిక 45వ డివిజన్ లోని రాజీవ్ నగర్ ( శ్రీలంక) ఇంద్ర నగర్ లో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి వర్ష ప్రభావం వలన వరద ముంపుకు గురైన బాధిత లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజీవ్ నగర్ (శ్రీలంక) ఇంద్రనగర్ ప్రాంతాల్లోని అధిక వర్షాల వలన ముంపుకు గురైన 70 మంది ముంపు బాధితులకు 25 కేజీల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో ఉల్లిపాయలు, ఒక కిలో బంగాళదుంపలు, ఒక ఆయిల్ ప్యాకెట్ మందులు పంపిణీ చేసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్న మన్నారు. 20 ఏళ్లుగా ఇళ్ల పట్టాల కొరకు ఎదురు చూస్తున్న మీ అందరికీ త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పట్టాలను అందించే బాధ్యతను చేపడుతుందన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న వారి అభివృద్ధికి వర్షాలు వరదలు కారణంగా నేటి మునుగుతున్న ఈ ఏరియాలో సంపు, డ్రైను నిర్మించినప్పటికీ ఇక్కడ వర్షాకాలంలో వరద ముంపు తగ్గలేదన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న మేము తరచు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారి సంక్షేమానికి వ్యక్తిగతంగా సహకారం అందించడంతో పాటు ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించేవారమని అన్నారు. గత ప్రభుత్వం లో నాయకులు ఈ ప్రాంతం అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆ దిశగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నేడు ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న మీ అందరికీ ఇళ్ల పట్టాలని అందించే బాధ్యతను చేపట్టను న్నామని వెల్లడించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వంలో ఎవరు పట్టించుకోలేదన్నారు. నేడు ఎన్ డి ఏ ఓటమి ప్రభుత్వం మీ సంక్షేమాన్ని కోరుతూ ముంపుకు గురైన 23 కుటుంబాలలోని 70 మంది ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులైన 25 కేజీల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో ఉల్లిపాయలు, ఒక కిలో బంగాళదుంపలు, ఒక ఆయిల్ ప్యాకెట్ మందులు పంపిణీ చేసి మీకు అండగా ఉంటున్నామన్నారు. ముంపుకు గురైన ఈ ప్రాంతంలో నిలువు ఉన్న నీటిని మూడు మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు తోడిస్తున్నామన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ఈ ప్రాంతంలో ప్రజల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు ఏడిసి, ఎంహెచ్ఓ,తాసిల్దార్, స్థానిక నాయకులు కొల్లు రమణ, నవీన్, మధ్య రాంబాబు,రాధా తదితరులు పాల్గొన్నారు.

## సినీ వాయిస్ CINEMA



# లవ్లీ బ్యూటీ క్లీవేజ్ షో

పుష్కర కాలం క్రితం ఆది సాయి కుమార్ తో కలిసి లవ్లీ సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శాన్వీ శ్రీవాస్తవ. మొదటి సినిమాతోనే హిట్ కొట్టిన ఈ అమ్మడు కొన్నాళ్ల పాటు సందడి చేసింది. అయితే టాలీవుడ్ లో ఈ అమ్మడికి స్టార్‌డమ్ దక్కలేదు. దాంతో కన్నడ సినిమాల వైపు అడుగులు వేసింది. టాలీవుడ్ లో దక్కని ఆఫర్లు మరియు స్టార్ డమ్ కన్నడ సినీ ఇండస్ట్రీలో ఈ అమ్మడికి దక్కింది. ఏడాదికి ఒకటి రెండు చొప్పున వరుసగా సినిమాలు చేస్తూ దశాబ్ద కాలం పాటు బిజీ బిజీగా కెరీర్ లో ముందుకు సాగుతూ వస్తోంది. ఈ ఏడాది కూడా ఈ అమ్మడు కన్నడంలో ఒకటి మరాఠి లో ఒక సినిమాను చేస్తుంది. సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గర కాలేక పోతున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంది. వయసు పెరిగే కొద్ది అందంగా మారుతుంది అన్నట్లుగా ఈ అమ్మడి అందం పెరుగుతూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు నెవ్వర్ బిఫోర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీవేజ్ షో అందాలను షేర్ చేసిన ఈ అమ్మడు నడుము నాభి అందాలను చూపిస్తూ కవ్విస్తోంది. ఇంతటి అందం ను టాలీవుడ్ మిస్ అయ్యిందా అంటూ తెలుగు నెటిజన్స్ ఈ అమ్మడి ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. ప్రస్తుతానికి కన్నడం లో గ్యాప్ ఇవ్వకుండా సినిమాలు చేస్తున్న శాన్వీ కాస్త గట్టిగా ట్రై చేస్తే కచ్చితంగా టాలీవుడ్ లో కూడా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## గోల్డెన్

బ్యూటీ.. అదేనండీ హీరోయిన్ సంయుక్త మీనన్ గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ అయ్యాయి. ప్రస్తుతం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది అమ్మడు. నాన్ స్టాప్ షూటింగ్స్ లో పాల్గొంటూ సినీ ప్రియులను తన చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల బాలీవుడ్ సినిమాలో నటించే ఛాన్స్ కూడా కొట్టేసింది. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ ను అస్సలు డిస్సపాయింట్ చేయదు సంయుక్త మీనన్. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. క్రమంగా తన ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో మెరుస్తుంటోంది. శారీల్లో ఎక్కువగా అందాలు ఆరబోస్తుంటోంది సంయుక్త మీనన్. తాజాగా పింక్ కలర్ శారీలో సంయుక్త తళుక్కుమంది. ప్లెయిన్ కలర్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకున్న బ్యూటీ.. ఓ షాపింగ్ మాల్ కు వెళ్లింది. అక్కడ కాఫీ తాగుతూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. సింపుల్ మేకప్ తో, హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్లను ఫ్లాట్ చేస్తోంది. వయ్యారంగా కూర్చుని ఫిదా చేస్తోంది. ఓరగా చూస్తూ మాయ చేస్తోంది. ఆమె టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. చెప్పాలంటే గులాబీ రంగు చీరలో సంయుక్త మీనన్ గార్జియస్ గా ఉంది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. పింక్ రోజ్ అంటూ కొనియాడుతున్నారు. బ్యూటినెస్ కు సంయుక్త ఇమేజ్ అని పొగిడేస్తున్నారు. చీరలో సంయుక్త అందాల జాతర అని చెబుతున్నారు.

# మేడమ్ 'సార్' మేడమ్ అంతే

మేడమ్ సార్.. మేడమ్ అంతే అంటూ బ్యూటీని ఆకాశానికెత్తేస్తున్నారు. అమ్మడి నయా పిక్స్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు. తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత సార్ సినిమాతో భారీ హిట్ ను అందుకుంది మలయాళ కుట్టి. బింబిసార, డెవిల్ సినిమాలతో మంచి హిట్స్ ను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం తెలుగులో స్వయంభు, బాలీవుడ్ లో మహారగ్ని, మాలీవుడ్ లో అనేక మూవీలు చేస్తోంది.



# సడన్‌గా తప్పుకున్న విశ్వక్

యంగ్ హీరో విశ్వక్ సేన్ డిఫరెంట్ కథలతో మూవీస్ చేస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. రీసెంట్ గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో విశ్వక్ సేన్ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. అయినప్పటికీ విశ్వక్ తన స్టార్ స్టామినాతో బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను ఫినిష్ చేశాడు. ఇక ప్రస్తుతం విశ్వక్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. వాటిలో మెకానిక్ రాకీ మూవీ రిలీజ్ షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ మూవీలో మీనాక్షి చౌదరి విశ్వక్ సేన్ కి జోడీగా నటిస్తోంది. ఇదిలా ఉంటే విశ్వక్ సేన్ సినిమాలు రిలీజ్ అయ్యే సమయంలో సోషల్ మీడియాలో కొంతమంది కావాలని టార్గెట్ చేస్తూ ఉంటారు. విశ్వక్ సేన్ కూడా వాటిపై సీరియస్ గానే రియాక్ట్ అవుతారు. ఈ సోషల్ మీడియా ట్రోలింగ్ వలన కొన్నిసార్లు స్టార్స్ చాలా ఇబ్బంది పడతారు. తాజాగా కల్కి సినిమా రిలీజ్ కాకుండానే సోషల్ మీడియాలో ఓ వ్యక్తి నెగిటివ్ కామెంట్స్ చేశారు. దీనిపై విశ్వక్ సేన్ కూడా తిరిగి కౌంటర్ ఇచ్చారు. అయితే ఇది కాస్త కాంట్రవర్సీగా మారడంతో విశ్వక్ సేన్ సైలెంట్ అయ్యాడు.



## అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైన కోడి తాతారావు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలో కానవరం గ్రామానికి చెందిన మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ జిల్లా అధ్యక్షులు కోడి తాతారావు అలియాస్ కిషోర్ సమాజానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకోవ డానికి కోడి కాంతారావు ఎంపిక య్యారని సోమలరాజు ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఎస్ శివరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులోని సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షి కోత్సవ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారనీ ఆ సంస్థ వెల్లడించింది. రాజానగరం మండలం నుండి కోడి కాంతారావు ఎంపిక కావడంపై మండల దళిత సంఘాలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాయి. సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును అందజేస్తున్న సోమల రాజు ఫౌండేషన్ ఫౌండర్ ఛేర్మెన్ ఎస్ శివరాజుకు కోడి తాతారావు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## చంద్రబాబు మౌనం విడిచి వాల్తేర్ (విశాఖ)డివిజన్ తరలింపును

# ఆపకపోతే చరిత్ర క్షమించదు

***ఆంధ్రులరా ఏకం కండి.మన మౌనం మన బిడ్డల భవిష్యత్‌కు శాపంగా మారుతుంది***

***ఆంధ్రప్రదేశ్ యువత - నిరుద్యోగుల భవిష్యత్ ను నిర్వీర్యం చేయటమే మోదీ సర్కార్ కుట్ర : మేడా శ్రీనివాస్ ఘాటుగా విమర్శ***

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎంపి లకు పార్లమెంట్ లో మోనంగా ఉంటే చాలు బారిగా అవినీతి ముడుపులు కురుస్తున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆరోపణ చేసారు. ఆంధ్రప్రదేశ్ యువత , నిరుద్యోగుల భవిష్యత్ పై మోడీ సర్కార్ కాలకూట విషం చిమ్ముతున్నా ఆంధ్ర ఎంపీలు సుద్ద పప్పు వలే మౌనంగా ఉండడం వెనుక బారి అవినీతి ముడుపులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని,ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను కార్పొరేట్స్ కు అనుకూలంగా తాకట్టు పెడుతున్నారనే ఊహగానాలు ప్రస్పుటంగా వినిపిస్తున్నాయని , మన ఆంధ్రప్రదేశ్ నుండి ప్రాతినిత్యం వహిస్తున్న మన ఎంపి లు ఎన్నడైనా మన రాష్ట్ర హక్కుల కోసం , కేంద్రం నుండి రావాల్సిన బకాయిల కోసం, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం , కొత్త ప్రాజెక్ట్ ల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన సందర్బం ఒక్కటైనా వుందా.. కనీసం మోడీ సర్కార్ ను ప్రశ్నించే దమ్ము, దైర్యం వుందా ! మోనంగా ఉంటే చాలు బహుళ జాతి కంపెనీల నుండి , విదేశీ కార్పొరేట్ సంస్థల నుండి కోట్ల రూపాయలు అక్రమంగా వచ్చి పడుతున్నాయని , మన ఎంపిలు ఆ అవినీతి మత్తుకు బానిసలుగా మారిపోయారని , గత 20 ఏళ్లు నుండి సొంత నియోజకవర్గం అభివృద్ధి కోసం మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు ఏ ఒక్కరైనా ఉన్నారా అని , ఈ తరహా అవినీతిని ప్రశ్నిచకుండా మోనంగా ఉంటే చాలు దొడ్డి దారిలో సొంత వారికి రాజ్యసభ సీటు దక్కోచ్చును, కొన్ని కొన్ని వేళ ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి అవార్డులు దక్కోచ్చునని ఆయన ఏద్దేవా చేసారు. ఏటా 10 వేల కోట్లు ఆధాయం వచ్చే



వాల్తేర్ (విశాఖ) డివిజన్ ను తరలించే కుట్రకు కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని, ఈ దగా ద్రోహం పై పాలకులు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని,ఒడిస్సా లో గల బిజెపి ఎంపి కి, ఆంధ్రప్రదేశ్ లో గల ఒక మంత్రి బినామీలకు రాయగడ ప్రాంతంలో పెద్ద మొత్తంలో బంజర భూములు వున్నాయని, ఆ భూములు విలువ పెంచుకోవటానికే ఎంతో ఆధాయాన్ని తెచ్చిపెడుతున్న వాల్తేర్ డివిజన్ ను రాయగడ కు తరలించే విధంగా ఒడిశా బిజెపి పాలకులు , ఆంధ్రప్రదేశ్ కూటమి పాలకులు సంయుక్తంగా ఆంధ్ర రాష్ట్ర యువత భవిష్యత్ కు ద్రోహం చేయటానికి సిద్దపడుతు న్నారని,మన ఆంధ్రప్రదేశ్ మేధావులు విశాఖ జోన్ అంటు అశాస్త్రీయ మైన మూర్కపు వాదనతో విశాఖపట్నం ప్రజలను తప్పుద్రోవ పట్టించ్చారని , నేడు విశాఖ వాల్తేర్ డివిజన్ కు జరుగుతున్న అన్యాయాన్ని మేధావులు ఎందుకు ప్రశ్నించటం లేదని , అమాత్యులతో ఈ కుట్రకు అనాడే చేతులు కలిపి జోన్ ముసుగులో డివిజన్ ను తరలించే బారి కుట్ర కు కొంతమంది మేధావులతో కుట్ర జరిగిందని , మోడీ సర్కార్ ఆంధ్ర బ్యాంక్ ను రద్దు చేసింది. వాల్తేర్ డివిజన్ ఒడిస్సా కు తరలించేస్తుంది. ప్రత్యేక హోదా, విభజన హామీలకు తూట్లు పొడుస్తుంది . ఆంధ్రప్రదేశ్ మేధావులుగా కీర్తనలు చెప్పుకునే వారి నుండి మన రాష్ట్రానికి ఏమి లాభం లేదని , మన రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ ఉండి ఏమి లాభమో ఆంధ్ర రాష్ట్ర యువత ఆలోచించి మేలుకోవాలని ఆయన తెలిపారు . డివిజన్ ను తరలిస్తే సుమారు 3 వేల పై భడి ఉద్యోగాలతో బాటు 30 వేల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం వుందని , మన రాష్ట్రానికి బారిగా నష్టం వాటిల్లుతుందని , ప్రస్తుతం ఆ చుట్టు ప్రక్కల వున్న అభివృద్ధిని సైతం కోల్పోతామని, గతం నుండి ఆర్పిసి పార్టి ఈ కుట్రను గమనించి వాల్తేర్ డివిజన్ పై కొంతమంది అమాత్యులు దృష్టి పడింది. జోన్ పేరుతా మేధావుల ముసుగులో జరుగుతున్న విశాఖ రైల్వే జోన్ నినాదం సాంకేతిక పరంగా కొన్ని అడ్డంకులు వున్నాయని మా పార్టి ఆనాడే సూచించిందని, నేడు మేము చెప్పినట్టే అమాత్యుల ద్రోహ పూరిత కుట్రనే నేడు అమలు చేస్తున్నారని , విశాఖపట్నం ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు డివిజన్ తరలిపోతే అతి పెద్ద ప్రమాదం వుందని , భావితరాలకు తీవ్ర ద్రోహం జరుగుతుందని ఆంధ్రులు గమనించి గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దూడ్డే త్రినాద్ ,ఎమ్ డి హుస్సేన్ , సుంకర వీర వెంకట భాస్కరరావు, దూడ్డే సురేష్ ,వర్ధనపు శరత్ కుమార్ , దోషి నిషాంత్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , బత్తెన శివన్నారాయణ,పి. ప్రసాద్ , మాసా అప్పాయమ్మ , అడపా శేషగిరి , లంక వీర వెంకట సత్యనారాయణ , కాలేపు సత్యనారాయణ ,కేతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com